

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శనివారం 07-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 290 రూ॥ 6.00




తెలంగాణ ఉద్యమ కారుడు, నర్సంపేట మాజీ ఏంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్ర రావు, నేటిధాత్రి9 డిజిటల్ మీడియా సీఈఓ కట్టా శివ సుబ్రహ్మణ్యం.

# తల్లి దండ్రులు తప్పు చేస్తున్నారు!

## పిల్లల విషయంలో దిద్దు కోలేని పొరపాట్లు చేస్తున్నారు

- రేపటి తరాన్ని అస్త వ్యస్తం చేస్తున్నారు.
- ఆటల పట్ల తగ్గుతున్న మక్కువ!
- ఆటల మీద ఆసక్తి లేకుండా పోతోంది.
- చదువు తప్ప మరేమీ వద్దంటున్న తల్లి దండ్రులు.
- కాలక్షేపం కోసం మొబైల్ ఇస్తున్నారు.
- ఆన్ లైన్ గేముల్లో పిల్లలు బిజీ గా వుంటున్నారు.
- రాత్రింబవళ్లు ఆన్లైన్ గేములు ఆడుతున్నారు.
- శారీరక శ్రమ లేకుండా పిల్లలు పెరుగుతున్నారు.
- చిన్న చిన్న సమస్యలు కూడా తట్టుకోలేని సున్నిత మనస్కులౌతున్నారు.
- అపార్ట్మెంట్ మెంట్ కల్చర్ వచ్చాకా పిల్లకు స్నేహాలు కూడా కరువై పోతున్నాయి.
- పిల్లలు కూడా ఒంటరి జీవితానికి అలవాటు పడుతున్నారు.










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888





రేపటి మీ "నేటిధాత్రి"లో

- సమాజం పోకడలు అర్థం చేసుకోలేక పోతున్నారు.
- బంధాలు, భాంధవ్యాలకు విలువ లేకుండా పోతోంది.




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025





శనివారం 07-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 290 రూ॥ 6.00


## ఎపిసోడ్ -1




# వాంగ్ధల్ లో ఫామ్ ల్యాండ్ పేరుతో రియల్ దందా



## అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయం!

## కష్టమర్ల ఆయుష్షు తీస్తున్న 'ఆయుష్మాన్ భవ'..

**"ప్రచారం నారాయణఖేడ్.. అమ్మకాలు వాంగ్ధల్!"**

ఈ వెంచర్ ప్రచారంలో మరో షాకింగ్ అంశం ఏమిటంటే మార్కెటింగ్‌లో ఈ ప్రాజెక్ట్‌ను నారాయణఖేడ్ ప్రాంతంలో ఉన్నట్లు పేర్కొంటూ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నారు. కానీ వాస్తవానికి ఇది సిర్గాపూర్ మండలం వాంగ్ధల్ గ్రామంలోఉంది . బ్రోచర్‌లలో ఒక ప్రాంతం పేరు చూపిస్తూ, వాస్తవంలో మరో ప్రాంతంలో ప్లాట్లు అమ్మడం ద్వారా కస్టమర్లను పక్కాగా తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



## శ్రీకారం పేరుతో రియల్ గారడీ.. ఫామ్ ల్యాండ్ పేరిట కోట్ల దందా!







## అధికారుల అండతో అక్రమ సామ్రాజ్యం!

**సంగారెడ్డి/సిర్గాపూర్ , నేటిధాత్రి:** నిబంధనలకు పాతర.. నమ్మితే నిలువు దోపిడీ! సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం వాంగ్ధల్ గ్రామం వేదికగా "శ్రీకారం" మరియు "ఆయుష్మాన్ భవ" పేర్లతో ఒక భారీ రియల్ ఎస్టేట్ మాయాజాలం సాగుతోంది. సర్వే నంబర్ 27లో ఫామ్ ల్యాండ్ పేరుతో రిసార్ట్ స్టైల్ ఫామ్ ల్యాండ్ అని ఆశ చూపి ఎటువంటి అనుమతులు లేని అక్రమ లే అవుట్ ప్లాట్లను అమాయక ప్రజలకు అంటగడుతూ కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రకృతి, వ్యవసాయం అంటూ 121 గజాల భూమిని ఒక లక్ష అరవై వేలకు, 605 గజాల భూమిని ఎనిమిది లక్షలకు అంటగట్టి దండిగా జేబులు నింపుకుంటుంది. గత ఏడాది కాలంగా జరుగుతున్న ఈ భూ దంధాలో పేదలే అత్యధికంగా మోసపోతున్నారు. పదేళ్లలో భూమి విలువ పెరగడంతో పాటు ఫామ్ ల్యాండ్ లోని వివిధ పండ్ల మొక్కలు, వాణిజ్య మొక్కల పెంపకం జరుగుతుందని తద్వారా రెట్టింపు ఆదాయం వస్తుందని బురిడీ కొట్టిస్తున్నారు.ఇప్పటికే వందల సంఖ్యలో ప్లాట్ల అమ్మకం పూర్తయ్యాయి. మోసాలను అడ్డుకోవాల్సిన రెవిన్యూ అధికారులే అక్రమాలకు ఆధరువుగా నిలవడం గమనార్హం. ఫామ్ ల్యాండ్ నిర్వాహకులతో కుదిరిన ఒప్పందమో, మంచి మర్యాదో తెలియదు గాని సిర్గాపూర్ తహసీల్దార్ మాత్రం వందల ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయడం గమనార్హం.

### అనుమతులు లేవు.. అన్నీ అక్రమమే!

వ్యవసాయ భూమిని ప్లాట్లుగా విభజించాలంటే ఖచ్చితంగా ఉండాల్సిన నాలా కన్వర్షన్, డీటీసీపీ లేదా హెచ్ఎండీఏ అనుమతులు ఇక్కడ మచ్చుకైనా లేవు. కనీసం స్థానిక పంచాయతీ అనుమతులు కూడా లేకుండానే సర్వే నంబర్ 27లో అక్రమ లేఅవుట్ నిర్మించారు. ఈ వెంచర్‌లో భూమి విస్తీర్ణం లెక్కలు వింటే మైండ్ బ్లాంక్ అవ్వాల్సిందే. సంస్థ రైతుల వద్ద కొనుగోలు చేసింది కేవలం 15 ఎకరాలు మాత్రమే. సైట్ వద్ద 49.18 ఎకరాల లేఅవుట్ ఉన్నట్లు ప్లాన్ చూపిస్తున్నారు. సోషల్ మీడియాలో మాత్రం ఇది 100 ఎకరాల మెగా ప్రాజెక్ట్ అని ఊదరగొడుతున్నారు. లేని భూమిని ఉన్నట్లు చూపిస్తూ అమ్మకాలు సాగిస్తుండటంతో, డబ్బులు కట్టిన బాధితులకు రేపు పొజిషన్ ఎక్కడ ఇస్తారో తెలియని గందరగోళం నెలకొంది. అనుమతులు లేని ఈ ప్లాంట్లను కొంటే భవిష్యత్తులో విద్యుత్, నీరు మరియు నిర్మాణ అనుమతులు పొందడం అసాధ్యమని, ప్రభుత్వం ఎప్పుడైనా వీటిని కూల్చివేసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ప్లాట్ల ముక్కలాట: ఒకే ప్లాట్ పలువురికి?

బ్రోచర్లలో 49 ఎకరాల్లో 310 ప్లాట్లు ఉన్నట్లు చూపిస్తూ, క్షేత్రస్థాయిలో మరో దందాకు తెరలే పారు. 5 గుంటల (605 గజాల) ప్లాట్‌ను సైతం మళ్ళీ ఒకటి, రెండు గుంటల చొప్పున ముక్కలు చేసి వేర్వేరు కస్టమర్లకు విక్రయిస్తున్నారు. ఒకే ప్లాట్ నంబర్‌పై పలు రిజిస్ట్రేషన్లు జరగడం వల్ల భవిష్యత్తు లో కొనుగోలుదారుల మధ్య కోర్టు గొడవలు, సివిల్ వివాదాలు తలెత్తే ప్రమాదం ఉంది.

### స్కూటీ ఆఫర్లు.. గ్రాఫిక్స్ హంగులు!

కస్టమర్లను బుట్టలో వేసుకోవడానికి ?8 లక్షల ప్లాట్ కొంటే స్కూటీ ఉచితం అంటూ ?30 వేల విలువ లేని నాసిరకం వాహనాలతో ఎర వేస్తున్నారు. బ్రోచర్లలో క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, కాటేజీలు, బాక్స్ క్రికెట్, చిల్డ్రన్ ప్లే ఏరియా వంటి గ్రాఫిక్స్ హంగులను చూపిస్తూ ప్లాట్లు అంటగడుతున్నారు. శని, ఆదివారాల్లో అక్కడ డమ్మీ కార్లు, జేసీబీలతో ఏదో అభివృద్ధి జరుగుతున్నట్లు 'షో' చేస్తూ, మిగిలిన రోజుల్లో నిశ్శబ్దంగా ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు.

### రైతుల వంచన.. అధికారుల అండ!

స్థానిక రైతుల వద్ద తక్కువ ధరకే అగ్రిమెంట్లు చేసుకుని,గడువు ముగిసినా వారికి పూర్తి డబ్బు లు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేసుకో కుండా సంస్థ వేధిస్తోంది. రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పిస్తూనే, ఆ భూములను కస్టమర్లకు చూపిస్తూ అమ్మకాలు సాగిస్తు న్నారు. ఇంత జరుగుతున్నా ఎమ్మార్వో కార్యాలయం అడ్డాగా రిజిస్ట్రేషన్లు జరగడం, డీపీఓ,ఎంపీఓ అధికారులు పట్టించు కోక పోవడంపై విమర్శలు వస్తున్నాయి.

### ప్రభుత్వ పథకాల పేరుతో మోసం?

తమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే రైతు బంధు, రైతు భీమా, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాల లబ్ధి కూడా అందుతుందని చెప్పి శ్రీకారం రియల్ ఎస్టేట్ నిర్వాహకులు అమాయక ప్రజలను ఆకర్షిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో సినీ తారలను ఉపయోగిస్తూ వెంచర్లకు విశ్వసనీయత కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కొంతమంది పెట్టుబడిదారులు నమ్మి ప్లాట్లు కొనుగోలు చేసి తరువాత ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని సమాచారం.

### అక్రమ లేఅవుట్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి!

వాంగ్ధల్లోని సర్వే నంబర్ 27లో జరుగుతున్న ఈ రియల్ ఎస్టేట్ మాయాజాలంపై జిల్లా కలెక్టర్ తక్ష ణమే ప్రత్యేక విచారణకు ఆదేశించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా సాగుతు న్న "శ్రీకారం ఫామ్ ల్యాండ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆయు ష్మాన్ భవ) వెంచర్ పైన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని 'నేటిధాత్రి' సాక్షిగా ప్రజలు కోరుతున్నారు.







## నాయకులను అధికారులను కాసులతో కండిషన్లో పెట్టేసా? ఎపిసోడ్-2



నిర్భయమైన వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025
శనివారం 07-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 290 రూ॥ 6.00







# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

- సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్
- లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సీఎం బాబు

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో

04 లో

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

## మీ అందరి మద్దతుతోనే గెలిచాం



- మాటలు, మూటలతో గెలిచి రాలేదు
- మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు
- వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దతుగా నిలిచా
- మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..







ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు.
వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో

- శిల్పకళా వేదికలో మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సత్కారం
- ఎస్సీ వర్గీకరణ నిర్ణయంపై సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన మాదిగ ఉద్యోగులు
- "ఈ ప్రభుత్వం మీదే... బలహీనుల పక్షాన నిలబడటమే నా ధర్మం" -- సీఎం రేవంత్ రెడ్డి

ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.

# ప్రజలను ఏమార్చే పాలన

## రెండేళ్లుగా అదే చేస్తున్నారు



- మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం
- గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు
- 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో

04 లో

# సివిల్స్ ఫలితాలు విడుదల

04 లో

- సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు
- అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్

# తెలంగాణ అభివృద్ధి మోదీ ప్రత్యేక శ్రద్ధ

- అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు
- వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి
- సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్, నేటిధాత్రి:
అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ

04 లో

# టిటిడి పూర్తిస్థాయి ఈవోగా ముద్దాడ

## బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర



తిరుమల, నేటిధాత్రి:
టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం

## వైసిపి వల్ల 30 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రం

- ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ. 3.32లక్షల కోట్ల బడ్జెట్
- పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- వైసిపి విద్యుత్ కొనుగోళ్ళతో రూ.12,250కోట్ల నష్టం
- విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్లు నష్టం
- రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగం
- రాష్ట్రాన్ని నిలబెట్టాలనే కూటమి కోసం పాటుపడ్డా
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి, నేటిధాత్రి:
జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం చేసి, ఏపీని గందరగోళంలోకి నెట్టివేశారని ఆంధ్రప్రదేశ్ ఉప

04 లో

# కేసీఆర్‌ను కలిసిన బాల్క సుమన్





హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం కలిశారు. ఇటీవల క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన బాల్క సుమన్ తొలిసారి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నికల్లో ఎంతో ధైర్యంగా, సమర్థవంతంగా పనిచేసి మెజారిటీ సభ్యులను గెలిపించుకున్నందుకు, కాంగ్రెస్ దౌర్జన్యాలను తిప్పికొట్టినందుకు బాల్కసుమన్‌ను అభినందించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతుంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరింపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్ ,ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు. చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులు పెట్టారు.సుమారు 16 రోజుల పాటు బెయిల్ దొరకకుండా అడ్డుపడ్డారు. రెండు రోజుల క్రితం జైలు నుంచి బయటకు వచ్చిన బాల్కసుమన్ నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కెసిఆర్‌ను కలిసి తాజా పరిణామాలను బాల్క వివరించారు.

# ఎర్ర బంగారంతో మార్కెట్ ఎరుపెక్కిన ఏనుమాముల

## భారీగా తరలి వచ్చిన మిర్చి బస్తాలు - రైతుల్లో ఆనందం



- రెండ్రోజుల్లోనే 35-40 వేల బస్తాల మిర్చి రాక
- మంచి నాణ్యతకు క్వింటాకు రూ.40 వేల వరకు ధర
- నాలుగేళ్ల తర్వాత పుంజు కుంటున్న దేశీ మిర్చి ధరలు

వరంగల్, నేటిధాత్రి:
వరంగల్‌లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు భారీగా

12 లో





- అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లుతూ
- నిత్యం జాతరలోనే ఉంటూ..శభాష్ శంకర్ రావు సాబ్ అనిపించుకుంటూ
- రథోత్సవం కోసం ముందస్తు చర్యలు..ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి

# పరిశుభ్రంగా కొమ్మాల జాతర

## ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రత

నర్సంపేట/గీసుకొండ,నేటిధాత్రి:
వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి.జాతర ఉత్సవాలు

12 లో

# జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం

అమరావతి, నేటిధాత్రి:

జగన్ హయాంలో ఆర్థిక విధ్వసం చేసి, ఏపీని గందరగోళంలోకి నెట్టివేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ 30ఏళ్లు వెనక్కు వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు. మంత్రి పయ్యావుల కేశవ్ అసెబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 3.32లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సామాజిక భద్రత పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇలాంటి పరిస్థితిని తట్టుకోవటం, పథకాలు ఇవ్వటానికి సీఎం చంద్రబాబుకు ఎంతో ధైర్యం ఉండాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా 'నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదని... భావితరాల కోసం' అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తులను పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. బడ్జెట్ లో చంద్రబాబు దూరదృష్టి, దక్షత, దార్శనికత అడుగడుగునా ఉందని కొనియాడారు. వైసీపీ హయాంలో చేపట్టిన విద్యుత్ కొనుగోళ్ల కారణంగా డిస్కంలకు రూ.12,250కోట్ల నష్టం వచ్చిందని చెప్పుకొచ్చారు. కరెంట్ సరఫరాలో కూడా ఇబ్బందులు వచ్చాయని వివరించారు. రూ.1.29 లక్షల కోట్లు విద్యుత్ సంస్థలు నష్టపోయాయని.. ఆ భారాన్ని ప్రజలపై మోపారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్రూఅప్ చార్జీలు రద్దు చేసి ట్రూడౌన్ పేరిట ఛార్జీలు తగ్గించామని ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వం రూ.9లక్షల కోట్ల మేర అప్పులు తమపై ఉంచి వెళ్లిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రూ.35వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని.. అందులో రూ.25వేల కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా రూ.7వేల కోట్లకు పైగా జత చేశామని వెల్లడించారు. గతంలో వైసీపీ రాష్ట్ర వాటా ఇవ్వకపోవటం వల్ల రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగమయ్యాయని చెప్పుకొచ్చారు. వైసీపీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వంలో ప్రారంభించామని తెలిపారు. జలజీవన్ మిషన్‌కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీకి 11మంది సభ్యులున్నా 11వందల మంది ఉన్నట్లుగా మాట్లాడుతారని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలు కూడా ప్రజలు నిజాలని బలంగా నమ్మే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఇతరుల స్వేచ్ఛను, హక్కులను హరించటం తమ హక్కని వైసీపీ భావిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి అసభ్య పదజాలంతో మాట్లాడే వారిని కట్టడి చేయాలని కోరారు. దోపిడి చేసే దొంగ పోలీసులను చూసి.. దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ అండ్ కో తీరు ఉందని సెటైర్లు గుప్పించారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు. కల్తీ వాళ్లే చేస్తారని... నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై మోపుతారని పవన్ కల్యాణ్ ఆగ్రహించారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలవాలన్నా.. అన్ని కులాల వాళ్లు ఓట్లు వేయాల్సిందేనని తెలిపారు. ఈ మధ్య కొందరు ఇష్టం వచ్చినట్లుగా తిట్టి



కులం వెనుక దాక్కుంటున్నారని ఫైర్ అయ్యారు. ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటే రాష్ట్రం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం దాటకపోతే ఏపీ విచ్ఛిన్నమవుతుందని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా మనమే చెప్పాలని అన్నారు. లేకపోతే ఎంత బ్జడెట్ పెట్టినా ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. పోలవరం, అమరావతిని వైసీపీ పక్కన పెట్టిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి నేతలందరం ఐక్యంగా ముందుకెళ్దామని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కూటమి చాలా బలంగా ఉండాలనేది తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. ఏపీ అభివృద్ధి కోసమే 2014లో అలయన్స్ కోసం కష్టపడ్డానని తెలిపారు. 2019లో అది సాధ్యం కాలేదని.. 2024లో మరోసారి వెనక్కు తగ్గి పొత్తు పెట్టుకున్నానని ప్రస్తావించారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే మనలో ఏదైనా చిన్నచిన్న సమస్యలున్నా సర్దుకోవాలని దిశానిర్దేశర చేశారు. రాజ్యాంగంలోని మూడు వ్యవస్థలు పరస్పర సహకారంతో పని చేయాలని తెలిపారు. ఏ వ్యవస్థలో లోపాలు ఏర్పడినా ప్రజలకు సేవ చేయటంలో ఇబ్బందులు వస్తాయని పేర్కొన్నారు. జగన్ అండ్ కో కుట్రలను ఎదుర్కోవాలంటే మనం కలిసి ఉండాలని పవన్ కల్యాణ్ సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిధులను పారదర్శకంగా ఖర్చు చేశామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ఎవరొచ్చినా వారు అడిగింది ఇవ్వటానికి తాను ప్రయత్నించానని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా తన శాఖల తరపున ఇచ్చిన నిధుల వివరాలు అందజేస్తున్నానని తెలిపారు. బడ్జెట్ వస్తుందంటే ప్రతి ఒక్కరూ ఎన్నో ఆశలు పెట్టుకుంటారని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 15సంవత్సరాలు ఏపీ కోసం కూటమి పని చేస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి బలంగా ఉండాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని అన్నారు. మంత్రులు కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ తమ శాఖల్లో బాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. పర్యాటక రంగంలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ధాన్యం రైతులకు 24గంటల్లో డబ్బులు జతచేశామని వెల్లడించారు.

మూడువేల గ్రామాల్లో తాగునీటి సమస్య గుర్తించామని... అక్కడ తొలి ప్రాధాన్యంగా నీరు ఇస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీవ్యాప్తంగా 48వేల జనావాసాల్లో సురక్షిత తాగునీరు ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2019 నుంచి 2024 మధ్య ఉపాధి హామీ పథకంలో రూ.610కోట్లు రోడ్ల కోసం ఖర్చు చేశారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.3,853కోట్లు రోడ్ల కోసం ఖర్చు చేశామని తెలిపారు. ఐదేళ్లలో 880 కిలోమీటర్లు సీసీ రోడ్లు వేస్తే మనం 6వేల కిలోమీటర్లు వేశామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్ని రోడ్లు 8,500కిలోమీటర్లు వేస్తే... మనం రెండేళ్లలో 17,500 కిలోమీటర్ల రోడ్లు వేశామని తెలిపారు. చిట్టచివర్లో ఉన్న ప్రజానీకానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే లక్ష్యంతో తాము పనిచేశామని పేర్కొన్నారు. ఇన్ని కష్టాలు, నష్టాలున్నా 11.75 ఆర్థిక వృద్ధిరేటు చూపించిన సీఎం చంద్రబాబుకు అభినందనలు. కోటి 11లక్షల సివిల్ కేసులు, 3కోట్లకు పైగా క్రిమినల్ కేసులు దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నాయని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ చెప్పారని అన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని గవర్నర్ సూచించారన్నారు. మన వద్ద ఉన్న కోర్టుల సంఖ్య, సిబ్బంది సంఖ్య ప్రకారం ఈ కేసులు ఎప్పటికీ పరిష్కారమవుతాయో చెప్పలేమని అన్నారు. చాలా కోర్టుల్లో కనీస సౌకర్యాలు లేవని.. మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు లేవని... న్యాయశాఖకు సరిపడా నిధులు బ్జడెట్‌లో కేటాయించాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ బ్జడెట్‌లో 100 కోర్టు గదులకు నిధులు కేటాయించటం సంతోషమని చెప్పుకొచ్చారు. ఎవరిపైన కేసు నమోదైనా అది వ్యక్తిగతం కాదని.. వారి కుటుంబం పైనా ప్రభావం చూపిస్తుందని తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని గవర్నర్ సూచించారని అన్నారు. కోర్టుల్లో మౌలిక సౌకర్యాలు, సాంకేతిక వ్యవస్థ ఏర్పాటు చేయటం అత్యవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

అమరావతి, నేటిధాత్రి:

రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు.

సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలో మీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బ్జడెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నా మన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నీస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. యోగా, నేచురోపతి లాంటి అంశాలను మేళవించి ప్రజారోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారని.. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. మావోయిస్టులను కట్టడి చేశామని.. ఫ్యాక్షనిజాన్ని రూపుమాపామని తద్వారా ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చిందని.. 'పెళ్లికి వెళ్తే కూడా రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రతకు వెళ్లిన ఎస్ఐ గాయపడేలా పర్యటనలు ఉంటాయా? గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పక్కన పెట్టుకునే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?' అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6-7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరిం చలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.

# ప్రజలను ఏమార్చే పాలన



- రెండేళ్లుగా అదే చేస్తున్నారు
- మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం
- గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు
- 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:

గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా? అంటూ నిలదీశారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ప్లాన్ అని విమర్శించారు. కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు. గత సీజన్ పంట బోనస్ ఇవ్వక చేతులెత్తేసారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారు. నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి రైతులకు వివరిస్తారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారు. రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకున్న దరఖాస్తులు దిక్కు లేకుండా పోయాయని హరీశ్‌రావు విమర్శించారు. యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం అంటూ కొత్త పాట పాడుతున్నారని దుయ్యబట్టారు .అందని గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది బాధితుల సంగతేంటో చెప్పాలని,సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ అడ్డుకట్ట లాంటివన్నీ పత్రికల్లో పబ్లిసిటీ ఇచ్చుకునేందుకు పెట్టుకున్న పేర్లు తప్ప, ఇందులో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పేరిట చేస్తున్న మీ గారడీలను ప్రజలు గమనిస్తున్నారని, దుర్మార్గ పాలనను నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు




# సివిల్స్ ఫలితాలు విడుదల

- సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు
- అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్

న్యాఢిల్లీ, నేటిధాత్రి:

సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్), వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుడారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# తెలంగాణ అభివృద్ధి మోదీ ప్రత్యేక శ్రద్ధ



హైదరాబాద్, నేటిధాత్రి:

అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు.

## 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం..

2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఎన్‌హెచ్163 (గతంలో ఎన్‌హెచ్-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఫ్లై ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు.

## భూసేకరణ పూర్తి కాలేదు..

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ఫ్లై ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఈ ఫ్లై ఓవర్ 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

# ఆప్కాస్‌లో మరణించిన వారి కటుంబ సభ్యులకు ఉద్యోగాలు

సిఐటియూ ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన



విశాఖపట్టణం, నేటిధాత్రి:

జివిఎంసి ఆప్కాస్ లో పనిచేసి మరణించిన, రిటైర్ అయిన పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. నూకరాజు, ఉరికూటి రాజు డిమాండ్ చేశారు. ఆప్కాస్ లో పనిచేసి, రిటైర్ అయిన, మరణించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,జివిఎంసి పారిశుధ్య విభాగం, నీటిపారుదల, యుజిడి, వెటర్నరీ, పార్కులు వంటి విభాగాలలో పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులలో చనిపోయిన, రిటైర్ అయిన వారి స్థానంలో, వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలన్నారు. వారందరికీ ఆప్కాస్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.వరప్రసాద్,జె.ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కార్మికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# బేగంపేట వాతావరణ శాఖ కార్యాలనికి బాంబు బెదింపు

తనిఖీలు చేపట్టి ఫేక్ కాల్‌గా గుర్తింపు



హైదరాబాద్, నేటిధాత్రి:

ఇటీవల విమానాశ్రయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేటలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. వాతావరణ శాఖ కార్యాలయానికి వచ్చిన ఈ బెదిరింపుతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. వెంటనే కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అయితే బాంబు బెదిరింపుతో కార్యాలయంలోని సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ కేంద్రానికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు

రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు కార్యాలయం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. నిత్యం వాతావరణ సమాచారంతో బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది ఈ ఆకస్మిక పరిణామంతో తీవ్ర టెన్షన్‌లో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బందిని కార్యాలయం బయటకు పంపినట్లు సమాచారం. ఇటీవల 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. ఇది కూడా అలాంటి ఆకతాయిల పని అయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం.

# అసోంలో కూలిన సుఖోయ్ యుద్ధవిమానం



- ఇద్దరు పైలట్లు దుర్మరణం
- ఒకరు ఆపరేషన్ సిందూర్ పైలట్ పూర్వేశ్ దురాగ్కర్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

అస్సాంలోని కర్బీ ఆంగ్లాంగ్‌లో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ జెట్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు చనిపోగా.. వారిలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పూర్వేష్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. పూర్వేష్(28).. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ముందుగా ఈ విషయం తమకు తెలియదని.. ఆపరేషన్ సిందూర్ ముగిసిన 15 రోజుల తరువాత తెలిసిందని పూర్వేష్ తండ్రి రవీంద్ర దురాగ్కర్ తెలిపారు. యుద్ధ సమయంలో పూర్వేష్ వద్ద ఫోన్ లేదని.. యుద్ధం ముగిసిన తరువాత పూర్వేష్ తమకు కాల్ చేసి విషయం చెప్పాడని రవీంద్ర తెలిపారు. అస్సాంలో ప్రమాదం జరగడానికి ఒక రోజు ముందు తన కొడుకుతో మాట్లాడినట్లు రవీంద్ర తెలిపారు. ఇంతలోనే ఇలా జరిగిందంటూ కన్నీరుమున్నీరయ్యారు. తన కొడుకు భారత వైమానిక దళంలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉందన్నారు. పూర్వేష్ ఎప్పుడు మాట్లాడినా యుద్ధ విమానాలను నడిపిన తన అనుభవాన్ని, ఐఏఎఫ్ జెట్‌ల వేగం గురించి ఎంతో ఆసక్తిగా చెబుతుండేవాడని.. తన సహోద్యోగులను ఎంతో గౌరవించేవాడని రవీంద్ర తెలిపారు. 'నా కొడుకు దేశ సేవలో తనను తాను త్యాగం చేసుకున్నాడు. పూర్వేష్ తన కలను నెరవేర్చుకున్నాడు. కానీ, తను కోరుకున్నంతగా దేశానికి సేవ చేయలేకపోయాడు. కేవలం 4 సంవత్సరాలు మాత్రమే పని చేశాడు. పది రోజుల క్రితం మా ఇంటికి వచ్చాడు. తిరిగి విధుల్లోకి చేరిన తరువాత ఇలా జరిగింది.' అంటూ రవీంద్ర విలపించారు. ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్, స్క్వాడ్రన్ లీడర్ అనుజ్ శిక్షణా మిషన్‌లో ఉన్నారు. జోర్హాట్ వైమానిక స్థావరం నుండి వీరి జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కనిపించకుండా పోయింది. సాయంత్రం 7:42 గంటలకు సుఖోయ్‌తో కమ్యూనికేషన్ కోల్పోయినట్లు తెలిపిన అధికారులు.. జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో కూలిపోయినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కర్ ఈ తోయిబాలో భాగమైన రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే భారత భద్రతా దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తరువాత పాకిస్థాన్.. భారత్‌పై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులకు తెగబడగా.. భారత రక్షణ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయి. ప్రతిదాడులతో పాక్‌ను షేక్ చేశాయి. మే 10వ తేదీన ఇరు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించారు. దాంతో ఆపరేషన్ సిందూర్ నిలిచిపోయింది.

# నెక్కొండ రైతు వేదికలో రైతులకు యంత్ర పరికరాల పంపిణీ



**నెక్కొండ, నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గ స్థాయిలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం నెక్కొండ మండలంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కలిసి రైతులకు రోటవేటర్లు, స్ప్రేయర్లు, వరిగడ్డి కట్టే యంత్రాలు, 11 చాళ్ల నాగళ్ళు తదితరంగా మొత్తం 86 వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యంత్ర పరికరాల సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించిందన్నారు. ఈరోజు రూ.16.5 లక్షల విలువైన యంత్ర పరికరాలను 86 మంది రైతులకు అందించామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నర్సంపేట నియోజకవర్గ రైతులకు రూ.95 లక్షల విలువైన సబ్సిడీ యంత్ర పరికరాలను ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మార్గదర్శకత్వంలో రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామని చెప్పారు. అనంతరం "ఆత్మ" పథకం కింద రైతులకు వ్యవసాయంలో నైపుణ్యత పెంపు, సాంకేతిక పద్ధతులపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా "ఆత్మ" ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, నెక్కొండ మండల వ్యవసాయ అధికారురి నాగరాజు తో పాటు నర్సంపేట మండల వ్యవసాయ అధికారి, ఏ ఈ ఓ లు అరుణ్, వసంత, ఆత్మ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్లో రోజు రోజుకు తగ్గుతున్న పత్తి ధరల.



**జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంటలో పత్తి ధరలు కొన్ని రోజులుగా స్థిరంగా తగ్గుతూ వస్తున్నాయి. వారం ఆరంభంలో ఆశాజనకంగా కనిపించిన ధరలు, వారాంతానికి వచ్చేసరికి గణనీయంగా పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం క్వింటాకు రూ.7,600, బుధవారం రూ.7,550, గురువారం రూ.7,500, శుక్రవారం రూ.7,450 పలికింది. కేవలం 5 రోజుల వ్యవధిలోనే క్వింటాకు రూ.150 వరకు ధర తగ్గడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కన్నెబోయిన సుజా -శ్రీనివాస్ యాదవ్



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ కు చెందిన కాగితోజు యాకన్నా, భార్య స్వర్ణలత ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులవగా స్థానికంగా ఉన్న కొందరు మానవతావాదులు సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులను భర్త యాకన్న ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలిపి మనోధైర్యన్ని కల్పించారు. సుజా శ్రీనివాస్ యాదవ్ అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసి అన్ని విధాలుగా వారి కుటుంబానికి ఎల్లవేళలా నా సహాయ, సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. వీరి వెంట నరసింగ వెంకన్న,నల్ల కిరణ్,రేణిగుంట సుధాకర్,గొట్టం సుభాష్, గొట్టం లక్ష్మణ్,ఇమ్రాన్,ఐరౌండ్ల అశోక్,వీరన్న, సుమన్, వెంకటేష్,హరీష్,గణేష్ తదితరులు ఉన్నారు.

# వనపర్తి లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన రోడ్ల విస్తరణ

## మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలి



**వనపర్తి నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కర్నూల్ రోడ్డు హైదరాబాదు రోడ్డు మహబూబ్నగర్ రోడ్డు కొల్లాపూర్ రోడ్డులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆస్తులు కోల్పోయే బాధితులను ఒప్పించి రోడ్ల విస్తరణ ఒప్పించి చేయించారని ప్రజలు తెలిపారు వివేకానంద చౌరస్తా రాజావారి పాలిటెక్నిక్ కళాశాల ముందర అదేవిధంగా కొత్త బస్టాండ్ దగ్గర రోడ్డు చిన్నగా ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తెలిపారు గతంలో కారు ప్రమాదం లో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయ ప్రజలు తెలిపారు మున్సిపల్ ఎన్నికల ముందు రోడ్ల విస్తరణ చేయిస్తామని నాయకులు హామీ ఇచ్చారని ప్రజలు తెలిపారు . కర్నూల్ రోడ్డులో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎస్ ఎల్ ఎన్ రమేష్ రోడ్ల విస్తరణ కొరకు తన షాపులను స్వచ్ఛందంగా కూలగొట్టుకున్నామని రమేష్ తెలిపారు ప్రజల ఇబ్బందులు రోడ్డు చిన్నగా ఉండటం వల్ల తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం విస్తరణ కొరకు స్వచ్ఛందంగా కటింగ్ చేయించుకున్నామని చెప్పారు గతంలో మార్నింగ్ వాకింగ్ లో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి రోడ్ల విస్తరణలో నష్ట పోయే బాధితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారని రమేష్ తెలిపారు అప్పట్లో తన షాపులను స్వచ్ఛందంగా తొలగించుకున్నందుకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి తనకు మరొకరికి సన్మానం చేశారని రమేష్ తెలిపారు వనపర్తి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మెగా రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వెంటనే రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాషా ఒక ప్రకటనలో కోరారు

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసనం



## ముఖ్య అతిథులుగా వార్డు కౌన్సిలర్ వల్లందాస్ ఉమా రవి

**కేసముద్రం, నేటిధాత్రి:** చైతన్య నగర్ లోని అంగన్ వాడీ ( ఏ డబ్ల్యు సి 1 ) కేంద్రాన్ని సందర్శించిన 16వార్డు కౌన్సిలర్ వల్లశీదాస్ ఉమా రవి తల్లుల కమిటి లో అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన కార్యక్రమం లో పాల్గొన్నారు సమస్యలను అడిగి తెల్సుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు,అనంతరం నూతన కౌన్సిలర్ వల్లందాస్ ఉమా రవి ని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమము లో ఏ ఎం టి కొమ్ము నిర్మల ఎం పి పి ఎస్ హెచ్ ఎం తాళ్లపల్లి రమేష్, ఏ డబ్ల్యు హెచ్ జ్యోతి, ఏ ఎన్ ఎం జయ,ఆశా వర్కర్ తధితరులు పాల్గొన్నారు

# విహా గౌడ్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్, నేటిధాత్రి:** మొగుడంపల్లి ఎస్ వి కే గార్డెన్ లో సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ గారి కూతురి మెదటి జన్మదిన శుభకార్యానికి హాజరైనా తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వీహ గౌడ్ ను అక్షింతలు వేసి ఆశీర్వదించి భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి బిజీ సందీప్ బాల్ రెడ్డి మొహమ్మద్ మోయిన్ నవీద్ సోహెల్ తదితరులున్నారు,

# అయినవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య శిబిరం

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు



**అయినవోలు, నేటిధాత్రి:** అయినవోలు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రజా పాలన ద్వారా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నాణ్యమైన వైద్యం అందించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే వాటిని కూడా ప్రభుత్వం ద్వారా కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొల్లపెల్లి మధు, అయినవోలు గ్రామ ఉపసర్పంచ్ బరిగల భాస్కర్, వార్డ్ సభ్యులు రాజేందర్, నల్లబెట్టి రాజు, అయినవోలు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తూరు కుమార్ స్వామి, రాంనగర్ రాజేష్ రెడ్డి, అయినవోలు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండేటి దిలీప్, అయినవోలు గ్రామ యూత్ ప్రెసిడెంట్ తాటికాయల ప్రశాంత్, కోట నర్సయ్య, అయినవోలు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లపల్లి పరమేష్ గౌడ్, బొల్లపల్లి శ్రీను గౌడ్, బొల్లపల్లి రఘు, సంపత్, చింత ఏలీయా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ముఖ, ఆనంద, ఆరోగ్య యోగ శిబిరం





**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో ఈ నెల 8వ తేదీ న అంతర్ముఖ, ఆనంద, ఆరోగ్య యోగ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చిర్ర యాకాంతం గౌడ్, చింతనూరి సతీష్ లు తెలిపారు. ఈ యోగ శిబిరం శ్రీ సత్యసాయి ధ్యానమండలి, విజయవాడ ఆధ్వర్యంలో, పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ మార్గదర్శకత్వంలో జరిగే ఈ





శిబిరంలో యోగాభ్యాసం ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగుపర్చుకోవడం, అంతర్ముఖ ఆనందాన్ని పొందడం, జీవితాన్ని సానుకూల దృక్పథంతో సాగించడం వంటి అంశాలపై సాధన మరియు ఉపన్యాసాలు నిర్వహిస్తారు. ఈ యోగ శిబిరంలో పాల్గొనే వారికి జీవితంలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయని వారు పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాల్గొనదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆసక్తి గల భక్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కొత్తకాపు ఈశ్వరమ్మ మండపము ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు



## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాసిద్దం.ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు విధి ప్రాంతానికి చెందిన కొత్తకాపు కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం నూతనంగా నిర్మించిన కొత్తకాపు ఈశ్వరమ్మ మండపాన్ని జహీరాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి గార్లతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి.వారికి కొత్తకాపు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,మాజీ వైస్ యం.పి.పి రాములు,సీనియర్ నాయకులు పట్లోళ్ళ.శ్రీకాంత్ రెడ్డి,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి,కౌన్సిలర్ అరుణ్ కుమార్,యూత్ కాంగ్రెస్డసీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,అశ్విన్ పాటిల్,కిరణ్ కుమార్ గౌడ్,రవి,పవన్ మరియు కొత్తకాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# తగలపల్లి మండల శాఖ మా కుమ్మడి రాజీనామాలు





**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలో. టీ.ఎస్. యు.టి.ఎఫ్.కు. తంగళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మాకు ఉమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా. మండల శాఖ ఆధ్వర్యంలో మాట్లాడుతూ. ఇటీవల. ు.ా.ఖ.ు.ఖీ. రాజన్న సిరిసిల్ల నాయకత్వ విషయంలో. రాష్ట్ర కమిటీ మరియు జిల్లా నాయకత్వ అప్రజాస్వామి కంగా. వ్యవహారించి. నందుకుగాను. తంగళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మెజార్టీ సభ్యుల అభిప్రాయశీ మేరకు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మరియు మండల శాఖ మొత్తం పదవీ బాధ్యతలకు మరియు ప్రాథమిక సభ్యత్వానికి .మాకుమ్మడిగా రాజీనామా చేసీ నట్లు బహిరంగంగా వెలిగించడం జరిగింది. రాష్ట్ర నాయకత్వం మండల శాఖ మెజార్టీ సభ్యుల నిర్ణయం తెలుసుకోక వారి అభిప్రాయాలకు వారికి భిన్నంగా వేవహరించి..నందుకు .గాను. నిరసనగా మండల శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశామని సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. మండల అధ్యక్షులు .కొక్కుల బాలరాజు. ప్రధాన కార్యదర్శి చింతకింది నాగరాజు. ఉపాధ్యక్షులు. చామంతుల ఆంజనేయులు. కోశాధికారి కోడం. ప్రశాంతి. మహిళా ఉపాధ్యక్షురాలు.పసుల సరిత. మండల కార్యదర్శి పోకల కిరణ్. మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఫలితాలు సాధించాలి.




## పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన బట్టు సాంబయ్య.

**నల్లబెల్లి, నేటిధాత్రి:** ఈనెల 14వ తేదీన జరగబోయే పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థినిలకు పరీక్ష కు సంబంధించిన ప్యాడు, పెన్నులను ఉచితంగా దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్య సాధన ఏర్పాటు చేసుకొని ఆ దిశగా కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి ఉద్యోగాలు సంపాదించే వరకు విశ్రమించకూడదు .అలాగే పదవ తరగతి పరీక్షలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థులకు 5116, ద్వితీయ ర్యాంకుకు3116 రూపాయల బహుమతిగా అందజేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులందరూ పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, ఎమ్మార్పీఎస్ నాయకుడు పనికిరత్నం, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలో 762 ఇండ్లు నిషేధిత జాబితాలో!



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి మరియు బీసీ కాలనీలో ఉన్నటువంటి ఇండ్లను నిషేధిత జాబితాలో ఉన్న ఇండ్ల గా చూపడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ మరియు బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల కడుపు కొట్టడానికే ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది ఎందుకంటే పట్టణంలో ఇందిరా కాలనీ , బీసీ కాలనీ, యాదగిరి పల్లి లో ఈ మూడు ప్రాంతాల్లో సుమారు 762 ఇండ్లను నిషేధిత జాబితాలోకి చేర్చింది దీనివలన ఆ యొక్క ఇల్లును అమ్మడం గాని ,కొనడం గాని ,లోన్ తీసుకోవడం గాని జరగదు దీనివలన ఆపద కష్టం వచ్చినా కూడా ఆ యొక్క ఇల్లు ని యజమాని అమ్మడానికి వీలు లేదు ఇది ప్రభుత్వం చేస్తున్నటువంటి దుర్మార్గం అయినటువంటి చర్య దీని ద్వారా సుమారు 762 కుటుంబాలు రోడ్డు మీద పడతాయి ఆ కట్టిన ఇల్లు కూడా విలువ లేకుండా పోతుంది మున్సిపల్ టాక్స్ ను ముక్కు పిండి వసూలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం నిజంగా సిగ్గుచేటు పేదల భూములను ఇండ్లను లాక్కోడానికే ఈ ప్రభుత్వం ఏర్పడిందా అని ప్రశ్నించారు ఇప్పటికే రియల్ ఎస్టేట్ లేక కొన్ని లక్షల మంది ప్రజలు వ్యాపారస్తులు రోడ్డు మీద పడ్డారు ఇలాంటి చర్యల ద్వారా బతికి ఉండగానే ప్రాణం తీసేటట్టు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది కావున తక్షణం స్థానిక ఎమ్మెల్యే గారు మరియు అధికారి యంత్రాంగం వీటన్నిటిని రెగ్యులర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొనడం జరిగింది లేనిపక్షంలో ఈ యొక్క అందరు బాధితులతోటి భారీ నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# ప్రధాన మంత్రి ప్రజలు చూస్తున్నారు..



**జహీరాబాద్, నేటిధాత్రి:** హోతి బి గ్రామంలో మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలు స్వప్న అధ్వర్యంలో జరిగిన "ద. పి.యం. ఇన్ కాంప్రమైజ్డ్"అనే కరిక్రమానికీ జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అస్మా హాజరయ్యారు.అస్మా మాట్లాడుతూ కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి పేరు ఎప్స్టీన్ ఫైల్లో కనిపించడమే కాకుండా, ఎప్స్టీన్ లాంటి సీరియల్ రేపిస్ట్ మరియు పెడోఫైల్తో తనకు సంబంధం ఉందని అతనే అంగీకరించాడు.ఎప్స్టీన్ ఫైల్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది, కానీ భారతదేశంలో అలాంటి వారిని రక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఎందుకు మౌనంగా ఉన్నారు.ప్రభుత్వం చర్య తీసుకోవడానికి నిరాకరించినప్పుడు, ప్రధానమంత్రి రాజీ పడ్డారా అని ప్రజలు ప్రశ్నిస్తారు? కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి తక్షణమే రాజీనామా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.దాచడానికి ఏమీ లేకపోతే, ఈరోజే దర్యాప్తుకు ఆదేశించండి. మహిళల గౌరవం కేవలం నినాదం కాదని నిరూపించండి. వందలాది మంది తల్లులు, సోదరీమణులు మరియు కుమార్తెలు కోపంతో సంతకం చేసి, సమాధానాలు కోరుతున్నారు.మేము మౌనంగా ఉండము. మేము వెనక్కి తగ్గము. న్యాయం రాజీనామాను కోరుతుంది. జవాబుదారీతనం ధైర్యాన్ని కోరుతుంది.ఈ కారిక్రామంలో మాజీ జెడ్.పి.టి.సి మాణిక్యమ్మ అనిత, బుజ్జమ్మ, సుజాత, చంద్రకళ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలసిన కంటం శిరీష కృష్ణారెడ్డి

**మేడ్చల్, నేటిధాత్రి:**
అలియాబాద్ మునిసిపల్ అభివృద్ధికి కృషి చేయాలని అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కంటం కృష్ణారెడ్డి కోరారు. మునిసిపల్ ఎన్నికల్లో చైర్ పర్సంగా నూతనంగా ఎన్నికైన తరవాత మొదటిసారి మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



నూతనంగా ఏర్పడిన మునిసిపల్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల జిల్లా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ జిల్లా సభ్యుడు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు ఆగడం లేదని గ్రామస్థుల ధర్నా



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామస్థులు, విద్యార్థులు ఆర్టీసీ బస్సులు తమ గ్రామంలో ఆగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. జహీరాబాద్ డిపోకు చెందిన బస్సులు రాయికోడ్, వట్పల్లి వైపు వెళ్తున్నప్పటికీ గ్రామంలో ఆగకపోవడంతో గ్రామస్థులు, విద్యార్థులు కలిసి సుమారు అరగంట పాటు బస్సులను అడ్డుకుని నిరసన తెలిపారు. డిపో అధికారులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గ్రామంలో ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిపో అధికారులను కోరారు.

# మున్సిపల్ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

- అభివృద్దే ద్యేయంగా పనిచేసే నాయకుడు పావుశెట్టి సునీల్
- 18వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పసుల శ్రీనివాస్

**పరకాల, నేటిధాత్రి:**
పరకాల మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పావుశెట్టి సునీల్ కుమార్‌ను శుక్రవారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా 18వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పసుల శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒంటేరు రమేష్ చైర్మన్‌ను కలసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు



తెలియజేసారు. ఈ సందర్భంగా పసుల శ్రీనివాస్ మాట్లాడుతూ పావుశెట్టి సునీల్ కుమార్ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం పరకాల పట్టణ అభివృద్ధికి మంచి సూచిక అని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేలా ఆయన పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం చైర్మన్ పావుశెట్టి సునీల్ సమర్థంగా పనిచేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

# వ్యవసాయ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకం పై ప్రత్యేక శిక్షణ

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల .గ్రామ శివారులోని. బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా అసోసియేట్ డి.ఎన్. కే.బి. సునీత దేవి మాట్లాడుతూ. పుట్టగొడుగుల పెంపకం ద్వారా యువతకు మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తుందని.





రైతులకు వ్యవసాయంతో పాటు పుట్టగొడుగుల పెంపకంపై దాని ద్వారా అదనపు ఆదాయం అర్జించ. వచ్చునని తెలుపుతూ.
అలాగే డాక్టర్ డి అశ్విని అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ప్లాంట్ పాథాలజీ మాట్లాడుతూ.
పుట్టగొడుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ప్లాంట్ పాదాలజీ పుట్టగొడుగుల పెంపకం వల్ల వచ్చే లాభాల మరియు అవకాశాల గురించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని డా.డి.అశ్విని. చాలా చక్కగా నిర్వహిస్తూ. ఇట్టి కార్యక్రమం పై అవగాహన నిర్వహిస్తూ వాటి ఫలితాలు ఏ విధంగా ఉంటాయని దానిని ఇట్టి కార్యక్రమంలో వివరించడం జరిగింది ఇట్టి శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొన్నారు

# విద్యార్థి స్వయం పాలన పాఠశాలలో ఒక వినూత్న కార్యక్రమం

**జహీరాబాద్, నేటిధాత్రి:**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం శంషల్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు అధికారుల పాత్రలను పోషించడం ద్వారా పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.
ప్రధానోపాధ్యాయురాలు
విజయకుమారి ఉపాధ్యాయులు కవిత నందినిల పర్యవేక్షణలో విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు ఆసక్తికరంగా పాఠాలు బోధించారు.
విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.



# అంత్యక్రియలకు రూ. 15 వేలు ఆర్థిక సాయం



## ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని కౌన్సిలర్ ఆరిఫ్, ముత్యాలు గౌడ్ అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ డబిల్ పూర్ కు. చెందిన ఇమ్రాన్ రైల్వే ట్రాక్ పట్టాలు దాటుతుండగా ప్రమాదవ శాత్తు ట్రైన్ డీ కొన్న ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ఆరిఫ్, ముత్యాలు గౌడ్ కలిసి మృతుది కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 15000 ఆర్థిక సహాయం అందజేసి మహారాష్ట్రలో వారి సొంత గ్రామాలకు తరలించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్ల వెంకటేష్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశం...



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం .చీరవంచ గ్రామంలో. నూతన గృహప్రవేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా. నాయకులు ప్రజా ప్రతినిధులు కలిసి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని. ప్రతి ఒక్క అర్హుల అందరికీ. విడుతల. వారీగా ఇందిర .ఇళ్లమంజూరు కానున్నట్లు. తెలియజేస్తూ. నిరుపేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం హర్నిశలు. కృషి చేస్తుందని. రాష్ట్రంలో ప్రతి పేదోడి ఆత్మగౌరవ ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లు .అని. ప్రజా ప్రభుత్వ పరిపాలనలో భాగంగా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలో. ఉంచుతున్నారని. అందులో. భాగంగా .రాష్ట్రంలో ఇల్లు లేని



నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి. పేదోడి సొంతింటి కల నెరవేర్చుతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ. ఇందులో భాగంగా ఈరోజు తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకున్న. లబ్ధిదారులు. వారు నూతన గృహప్రవేశం. చేసినారని ఈశీ దుకు గానులబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు. ఈ సందర్భంగా మాచిరకాల. కల .నెరవేర్చిన వారందరికీ లబ్ధిదారులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో .సర్పంచ్ రేణుక రాజు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ. హౌసింగ్ ఏఈ. హమీద్. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. జలగంప్రవీణ్. పాక్స్. డైరెక్టర్ కొండయ్య. జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి. జలంధర్ రెడ్డి. సుద్దాల శ్రీనివాస్. నలువలరాజిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# పట్టణ అభివృద్ధికి సహకరించాలి



## తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

**తొర్రూరు, నేటిధాత్రి:** తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తోరూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాదుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా బుర్ర వెంకటేష్ గౌడ్ ఎన్నిక.

**చిట్యాల, నేటిధాత్రి:**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా ఉప సర్పంచ్ ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ హాజరైనారు అనంతరం మాట్లాడుతూ దేశ అభివృద్ధి కి గ్రామాలే పట్టుకొమ్మలు కాబట్టి గ్రామ అభివృద్ధి లో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా కార్తీక్ కోరారు ప్రజా సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచ్ లు ప్రత్యేక చొరవ చూపించాలని



కార్తీక్ అన్నారు, అనంతరం ఉప సర్పంచ్ ల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ని కార్తీక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన బుర్ర వెంకటేష్ గౌడ్ ను ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు , అనంతరం వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఉప సర్పంచ్ ల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

# ఆదర్శ మునిసిపల్ లక్ష్యం చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి



## అలియాబాద్ లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం

**మేడ్చల్, నేటిధాత్రి:** అలియాబాద్ ను ఆదర్శ మునిసిపల్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి శ్రమదానం, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది సహకారం తో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి అలియాబాద్ మున్సిపాలిటీని ముందు వరసలో ఉంచుతామని తెలియజేశారు.
99 రోజుల కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. అన్నిరంగాల్లో మునిసిపల్ ను అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్ర శేఖర్, వైస్ చైర్ పర్సన్ కన్ రెడ్డి మాలతి, వార్డు



కౌన్సిల్లర్లు గాదె వెంకటేష్, గూదె వెంకటేష్, కైరా గణేశ్, ముద్దమ్ సుధాకర్ రెడ్డి, కోడూరి మౌనిక, సరసం వనజ, జస్వంత్ రెడ్డి, అప్పవత్ వెంకటేష్, ఏఈఈ సనా షాహీన్, ఇంచార్జి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్, ఇంచార్జ్ రెవెన్యూ ఇనస్పెక్టర్ విజయ్ కుమార్, నాయకులు కంఠం కృష్ణ రెడ్డి, కోడూరి దినేష్, తూము శ్యామ్, మహిళా సంఘాలు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి
ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు





ఎమ్మెల్యే కి ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం జగిత్యాల జిల్లా కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు

# ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నారు తేదీ 08 03 2026 ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిం చబడును. మెడికల్ హెల్త్ క్యాంప్ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలకు గట్ల కనపర్తి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాలైన నర్సింహులపల్లి ప్రోచా రశీ,మాందారిపేట సూరంపేట మరియు పులుకుర్తి తదితల గ్రామాలకు చెందిన మహిళలు ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి



**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సి.ఆర్ నగర్ బాంబుల గడ్డ కమ్యూనిటీ హాల్లో జరిగిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈరోజు నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ళ వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకుల సేవలందించడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్స్,జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మీ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ మూడో వార్డు కౌన్సిలర్ అరుణ్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మల్లక్కపేటలో మిర్చి దొంగతనం

**దాదాపు 6బస్తాల వరకు మిర్చిని ఎత్తుకెళ్లిన దొంగలు... తీవ్ర నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు... మిర్చి ఎత్తుకెళ్లడంతో కుటుంబం పై ఆర్థిక ప్రభావం పడుతుంది-రైతు దొమ్మటి బాబు...**



**పరకాల,నేటిధాత్రి:** మండలంలోని మల్లక్కపేట గ్రామంలో మిర్చి దొంగతనం కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు దొమ్మటి బాబు పండించిన మిర్చిని గుర్తు తెలియని దొంగలు దోచుకెళ్లిన ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.రైతులు రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంటను ఇలా దొంగలు ఎత్తుకెళ్లడం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే, మల్లక్కపేట గ్రామానికి చెందిన దొమ్మటి బాబు తన వ్యవసాయ భూమిలో పండించిన మిర్చిని కోసి పొలంవద్ద నిల్వ ఉంచాడు.మార్కెట్ కు తరలించేందుకు



సిద్ధంచేసుకునే క్రమంలో మిర్చిని బావి వద్దనే ఎండబోసిన క్రమంలో రాత్రికి రాత్రే మాయం కావడంతో రైతు తీవ్రంగా కలత చెందాడు.
అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 6బస్తాల వరకు మిర్చిని దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది.
రోజులాగానే తెల్లవారుజామున పొలానికి వెళ్లిన రైతు మిర్చి కుప్ప అనుమానస్పదంగా చిందర మందరగా కనిపించకపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు.వెంటనే గ్రామస్థులకు విషయం తెలియజేశాడు.రైతులు తమ పంటలను రాత్రి వేళల్లో కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామంలోని ఇతర రైతులు కూడా ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి దొంగతనాలు కొనసాగితే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటలపై ఆధారపడి జీవించే రైతులకు ఇది పెద్ద దెబ్బ అని అభిప్రాయపడుతున్నారు.

**దొంగతనానికి గురైన మిర్చి పంట రైతు-దొమ్మటి బాబు.....** ఈ సందర్భంగా రైతు దొమ్మటి బాబు మాట్లాడుతూ ఎంతో కష్టపడి పండించిన పంటను ఇలా దొంగలు దోచుకెళ్లడం తనకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు.నెలల తరబడి శ్రమించి పండించిన మిర్చిని మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసిన సమయంలో ఈ దొంగతనం జరగడం చాలా బాధ కలిగించిందని పేర్కొన్నాడు.రాత్రికి రాత్రే దాదాపు పది బస్తాల మిర్చి మాయం కావడంతో తనకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లిందని తెలిపాడు.మార్కెట్‌లో మిర్చి ధరలు కొంత మెరుగ్గా ఉన్న సమయంలో అమ్మేందుకు సిద్ధం చేసిన పంట ఇలా పోవడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడుతుందని వాపోయాడు. రైతులు ఎంతో కష్టపడి పండించే పంటలను కాపాడుకునేందుకు కూడా ఇప్పుడు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

# బర్దీపూర్ ఆశ్రమంలో వైభవంగా దత్తగిరి మహారాజ్ ఆరాధన మహోత్సవాలు

**ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాఎం సిద్ధం.ఉజ్వల్ రెడ్డి**



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ ఝరాసంగం మండలంలోని సుప్రసిద్ధ బర్దీపూర్ ఆశ్రమం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.శ్రీ దత్తగిరి మహారాజ్ వార్షిక అమర తిథిని పురస్కరించుకుని ఆశ్రమ ప్రాంగణంలో మహా మృత్యుంజయ మంత్ర శత సహస్ర జపయజ్ఞం, దత్తహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఎఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.బర్దిపూర్ ఆశ్రమ అప్ప వారిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ దత్తగిరి మహారాజ్ వంటి మహనీయుల ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,లోక కళ్యాణం కోసం నిర్వహించిన ఈ జపయజ్ఞం అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటునన్నారు. ఈ కార్యక్రమంలో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,నర్సింహారెడ్డి,అశ్విన్ పాటిల్,జగదీశ్వర్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# DCCB శాఖలో ఏటీఎం సేవలు ప్రారంభం



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలోని డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డిసిసిబి) శాఖలో ఏటీఎం సేవలను శుక్రవారం ప్రారంభించారు. దాదాపు రెండేళ్లుగా ఏటీఎం సౌకర్యం లేక ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ ఏర్పాటు జరిగింది. వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉన్న ఈ ప్రాంతంలో రైతులు, వ్యాపారులు, ఖాతాదారులకు నగదు ఉపసంహరణ సులభతరం అవుతుంది. ఈ కార్యక్రమంలో సి.ఓ సురేష్, జీఎం శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ వెంకటేశం, బ్రాంచ్ మేనేజర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రమేష్ రెడ్డి చియా సీడ్స్ తో కొత్త బాట



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన యువ రైతు రమేష్ రెడ్డి, వ్యవసాయ అధికారి సలహాతో 2.5 ఎకరాల్లో తొలిసారిగా 'చియా సీడ్స్' సాగు చేస్తున్నారు. కర్ణాటక, మహారాష్ట్రల్లో పండే ఈ పంటను తన ప్రాంతంలో ప్రవేశపెట్టి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని నిరూపిస్తున్నారు. సంప్రదాయ పంటల కంటే వినూత్నమైన ఈ సాగు వైపు యువత రావాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. రమేష్ రెడ్డి ఈ విషయంలో ఆదర్శంగా నిలుస్తున్నారు.

## మున్సిపల్ ఉద్యోగి సాయిరాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**వనపర్తి,నేటిదాత్రి:**వనపర్తి మున్సిపాలిటీ లోధ్యారపోగు సాయరాం సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు ఆయన అనారోగ్యముతో మరణించారని.సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ కౌన్సిలర్ మదన్ కవి జనజ్వాల గంధం నాగరాజు తో కలసి సాయిరాం పార్థివ దేహానికీ నివాళ్ళు అర్పించామని శంకర్ గౌడ్ తెలిపారు ఈసందర్బంగా ఆయన మాట్లాడాడు మున్సిపల్ ఉద్యోగి సాయిరాం మృతి పట్ల దిగ్భాంతి వ్యక్తం చేశారు మృతుని కుటుంబా న్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోని మృతుడు సాయిరాం కుటుంబంలో మున్సిపాలిటీలో ఉద్యోగం ఇవ్వాలని కొరారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ చిన్నారెడ్డి



**వనపర్తి నేటిదాత్రి:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం లో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఎమ్మెల్యేలు తూడి మేగారెడ్డీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి జి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మీడిదొడ్డి మాదవి జిల్లా అధికారులు పాల్గొన్నారు

## కోటంచ నరసింహస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి,నేటిధాత్రి:** రేగొండ మండలం,కొడవటంచ్చ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు

**గిఫ్ట్ ఏ స్మైల్ ఆధ్వర్యంలో,పెన్స్,ఎగ్జామ్స్ పాడ్స్ పంపిణి**



**సిరిసిల్లటౌన్,నేటిధాత్రి:**సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని పెద్దూరులోని కస్తూరిబ గురుకుల పాఠశాలలో మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు( గిఫ్ట్ ఏ స్మైల్) ఆధ్వర్యంలో పదో తరగతి రాయబోయి విద్యార్థినీ, విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ మరియు పెన్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా 9వ వార్డ్ కౌన్సిలర్ దొంతులేని కళ్యాణి అశోకరావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థిని విద్యార్థులు విజయవంతంగా పదో తరగతి పరీక్షలు రాసి, అత్యధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు గౌరవప్రదంగా ఈ విజయాన్ని అందించాలని తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో భాగంగా ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేకాలి,ఎనిమిదో వాడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విడుదల దేవయ్య,మాజీ సర్పంచ్ ఆదేపల్లి దేవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..

**ఎన్జీవోస్ కాలనీ వెంకటేశ్వర స్వామి వారి దక్షిణ గోపుర నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే..**



**హన్మకొండ,నేటిధాత్రి:**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 59 వ డివిజన్ వికాస్ నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వరఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా



ఆలయంలో అభయాంజనేయ స్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం కూడా ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే నాయిని పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం 58వ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దక్షిణ గోపుర నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంసందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భూమి పూజలో పాల్గొని నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు చేపట్టిన పావుశెట్టి సునీల్

**పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసా....; మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్**



**పరకాల,నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.చైర్మన్‌గా పావుశెట్టి సునీల్ కుమార్ శుక్రవారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు.చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సునీల్ కుమార్‌ను అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు. అలాగే మున్సిపల్ కౌన్సిలర్‌లను కూడా ఆయన సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ పావుశెట్టి సునీల్ మాట్లాడుతూ పట్టణ ప్రజల విశ్వాసంతో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సునీల్ కుమార్ ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి లక్ష్యమని తెలిపారు.పరకాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి,పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం,రోడ్ల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు.పావుశెట్టి సునీల్ కుమార్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో ఆయన అనుచరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.పట్టణ అభివృద్ధి కోసం చైర్మన్ సునీల్ కుమార్ నాయకత్వంలో మున్సిపాలిటీ ముందుకు సాగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా హెల్త్ మిషన్ ఎమ్మెల్యే జీఎస్సార్.



**భూపాలపల్లి,నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా హెల్త్ మిషన్ – 100 ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జంగేడు కేజీబీవి హాస్టల్లో జరిగిన హెల్త్ మిషన్ –100 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి 2 నుండి జూన్ 9 వరకు కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు,చిన్నారులు, వృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలను నేరుగా చేరువేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, ఈ మిషన్ మొత్తం నాలుగు దశల్లో అమలవుతుందని, ముఖ్యంగా ఈ 100 రోజుల్లో దాదాపు 42 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు టి డయాగ్నొస్టిక్ ద్వారా సుమారు 30 రకాల వైద్య పరీక్షలను పూర్తిగా నిర్వహించనున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ కౌన్సిలర్ బోడ్డు అశోక్ కేజీవీబీ ప్రిన్సిపాల్ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత పునర్దరణ కార్యక్రమం..

**తంగళ్ళపల్లి ,నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు ఈసందర్భంగా ఖమ్మం లో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలక్యాడర్ను పెంచుకుంటూ పోరాటాలు కొన.సాగించిందని. అలాగే ఈ క్రమంలో .100 .సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అనేక త్యాగాలు చేసిందని అన్యాన్యమైనపోరాటాలు చేసిందని. ఈ సందర్భంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తంగళ్ళపల్లి మండలం .లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన .సింగిరెడ్డి భూపతిరెడ్డి. నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడి మందాపూర్. గుట్టల్లో.నైజం పోలీసులచే.బూటకం ఎన్కౌంటర్లో అమరుడు.య్యారని. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి ఉపాధి హామీ కార్మికుల అనేక అడ్డంకులు సృష్టిస్తూ అనేక సమస్యలను సృష్టిస్తూ ముఖ్యంగా .ముఖ కలకలు.వినిపించాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన చట్టాలు కార్మికులను ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసే పద్ధతి కొనసాగుతుందని. ఈ.జీ.ఏ.పథకాన్ని తీసేసి జి.రాశీ.జి. చట్టాన్ని తీయడానికి తీవ్రంగా.వ్యతిరేకిస్తున్నాం అని ఈ చట్టం మూలంగా కేంద్ర ప్రభుత్వం ఇంతకు ముందు 90% నిదులు .కేటాయించగా. ఇప్పుడు కేంద్రం 60 శాతం గాను రాష్ట్రాల 40% గానూ రాష్ట్రాల మీద భారం పడుతుందని ఇది .జిరాంజీ చట్టాన్ని రద్దుచేసి జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని.జిరాంజీ పథకంలో యంత్రాల వాడకాన్ని రద్దు చేయాలని కోరుతున్నాం మనీ. ఈజీఎస్ పథకంలో 15 రోజులకు ఒకసారి వేతనాలు ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ. నెలల తరబడి పని చేసే కార్మికులకు డబ్బులు ఇవ్వకపోవడం మూలంగా. ఈజీఎస్ అని అంటేనే కార్మికులకు.విసుక్కునే పరిస్థితి వస్తుందని. కార్మికుల ఉపాధి హామీ పథకంలో పని కావాలంటే స్థానిక ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకుంటేనే పని దొరికేది పని హక్కుగా కొనసాగింది. బిజెపి ప్రభుత్వం పని హక్కును రద్దుచేసి కేవలం పథకంగా అమలు చేసే పద్ధతిని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని తక్షణమే ఈజీఎస్ కొనసాగించాలని చట్టాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా. ప్రతి సంవత్సరం సిపిఐ పార్టీ సభ్యత్వ పునర్దరణ కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య సమావేశశీ. సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు. ఆధ్వర్యంలో నిర్వహిస్తూ సిపిఐ పార్టీ సభ్యత పునర్దరణ కార్యక్రమం లో. భాగంగా మండల శాఖ సిపిఐ సభ్యత పునర్దరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఇట్టి కార్యక్రమంలో. సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# నేటి నుండి హనుమకొండ జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలు

**డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య.....99 రోజుల 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కార్యక్రమం...నలుగు దశల్లో వైద్య సేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు..ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**




**హన్మకొండ,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు నాలుగు దశల్లో ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.మొదటి దశలో స్పెషలిస్ట్ వైద్య సేవలు మొదటి దశలో భాగంగా ఈనెల 6 నుండి 31 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్పెషలిస్ట్ వైద్యులతో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంజీఎం, ప్రసూతి ఆసుపత్రుల నుండి స్త్రీ వైద్య, శిశు వైద్య, జనరల్ ఫిజీషియన్, కంటి మరియు ఎముకల వైద్య నిపుణులు ఈ శిబిరాల్లో అందుబాటులో ఉంటారు.ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తారు.పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలుఆర్.బి.ఎస్.కె బృందాల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. బాలికల పాఠశాలల్లో స్త్రీ వైద్య నిపుణులతో ప్రత్యేక అవగాహన సదస్సులు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు తోడ్పడే సిపిఆర్ పై శిక్షణ ఇస్తారని డీఎంహెచ్ఓ వివరించారు.ప్రారంభమైన శిబిరాలు – షెడ్యూల్ వివరాలునేడు అయినవోలు పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన మొదటి వైద్య శిబిరాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కె.ఆర్. నాగరాజు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి శిబిరాల షెడ్యూల్ ఇలా ఉంది:**మార్చి 7 । కడిపికొండ ॥ మార్చి 9 । కమలాపూర్ ॥ మార్చి 10 । కొండపర్తి ॥ మార్చి 11 । ముల్కనూర్ ॥ మార్చి 12 । శాయంపేట ॥ మార్చి 13 । సిద్దాపూర్ ॥ మార్చి 14 । ఉప్పల్ ॥ మార్చి 16 । వేలేరు ॥ మార్చి 17 । దామెర ॥ మార్చి 18 । హసన్పర్తి ॥ మార్చి 20 । వంగర ॥ మార్చి 23 । రాయపర్తి**

। మార్చి 24న బోడగుట్ట, 25న లష్కర్ సింగారం, 26న పెద్దమ్మగడ్డ, 28న పోచమ్మకుంట/శాయంపేట, 30న సోమిడి/వడ్డేపల్లి, 31న తిరిగి పోచమ్మకుంట మరియు వడ్డేపల్లిలో శిబిరాలు జరుగుతాయి.మహిళా సమాఖ్య సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, కావున ప్రజలందరూ తమ ఆరోగ్య పరిరక్షణకై ఈ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని డాక్టర్ అప్పయ్య కోరారు

# గ్రామ అభివృద్ధిలో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలి

**బొట్ల కార్తీక్ (ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు)**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా ఉప సర్పంచ్ ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ హాజరైనారు అనంతరం మాట్లాడుతూ దేశ అభివృద్ధి కి గ్రామాలే పట్టుకొమ్మలు కాబట్టి గ్రామ అభివృద్ధి లో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా కార్తీక్ కోరారు ప్రజా సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచ్ లు ప్రత్యేక చొరవ చూపించాలని కార్తీక్ అన్నారు అనంతరం ఉప సర్పంచ్ ల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ని కార్తీక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులు ఒద్ది చంద్రయ్య (మహాదేవ్పూర్) జిల్లా అధ్యక్షులు -- గట్టు ప్రదీప్ గౌడ్ (గోరి కొత్తపల్లి)జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుబొబ్బిలి రాజు (కొయ్యూర్)జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెల శంకర్ (రేగొండ) జిల్లా ఉపాధ్యక్షులు చమ్మాల సుధీర్ కుమార్ (మహాదేవ్ పూర్)మొగిలి శంకర్ (ఘనపూర్ ములుగు)జిల్లా కోశాధికారి ఆలం స్వర్ణలత (మహాముత్తారం)జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్ (చిట్యాల)జిల్లా అధికారప్రతినిధి కొండగొర్ల బాణయ్య (కాటారం) ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో వివిధగ్రామాలకు ఉపసర్పంచ్ పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**99 రోజుల కార్యక్రమం ప్రారంభం**



**ప్రతినిధి, నేటిధాత్రి:** 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని మూడుచింతలపల్లి పురపాలక సంఘ చైర్మన్ జాము రవి అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు నేరుగా ప్రజలవద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మోర్సుబాయ్ శశిరేఖ, కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, నవీన్ నాయక్, ముద్దం పాపిరెడ్డి, వంగ ప్రియాంకరెడ్డి, చిన్న లచ్చ సరిత శ్రీనివాస్, రమేష్, జ్యోతి, స్వామి, గోవర్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీలత, లత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తాం

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం...వార్డు కౌన్సిలరుతో కలిసి వార్డులో పర్యటించిన....చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**



**నర్సంపేట,నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో గల ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తామని మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 2వ వార్డులోస్థానిక కౌన్సిలర్ కాంపెల్లి వీణ–విజేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా పర్యటించారు.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉదయం వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.అదే విధంగా 2వ వార్డులో వాటర్ సమస్యను గుర్తించడం జరిగిందని పాడైపోయిన బోర్లు అలాగే బావులు రిపేర్ చేయించి నీటిని అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టామని త్వరలోనే బావులు బోర్ల ద్వారా నీటిని అందిస్తామని పేర్కొన్నారు.వార్డులో అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, సానిటేషన్ ఎస్సై శ్యామ్, 3వ వార్డు కౌన్సిలర్ ముత్తినేని వెంకన్న, 4వ వార్డు కౌన్సిలరు బీరం భరత్ రెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ యుగంధర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నవీన్, చిదురాల రాంరెడ్డి, దూపటి కుమార్, కేశపాక సాంబయ్య, ఎండీ రజాక్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కి పిల్లలను పంపించడంలో ప్రజాప్రతినిధులు సహకరించాలి.



**చిట్యాల,నేటిదాత్రి:** చిట్యాల మండలం లోని చల్లగరిగే ఒకటవ సెంటర్లో అంగన్వాడీ టీచర్స్ నిర్వహించిన ప్రజా పాలన ప్రోగ్రామ్ నకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్, , మరియు వార్డ్ మెంబర్ మార్క నగేష్ హాజరైనారు. కేంద్రాలలో పరిసరాల పరిశుభ్రతను నిర్వహించుకోవడం జరిగింది. 99 రోజులు చేయాల్సిన ప్రజాపాలన కార్యక్రమాల గూర్చి జయప్రద సూపర్వైజర్ వివరించారు. తదుపరి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లలందరినీ సమయానుకూలంగా కేంద్రాలకు మరియు ప్రైమరీ స్కూల్ కు పంపించుటలో ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరి ఉన్నారు. తదుపరి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి చెందుటకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరమున్న, సమస్యలున్న వారి దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపి మొదటిఅంగన్వాడీ కేంద్రంలో గ్యాస్ స్టవ్ పాడైందని తెలపగానే వెయ్యి రూపాయలు బహుకరించి కొనుక్కోమని తెలిపినారు. గత సమావేశంలో గ్రామ పెద్దలు చాడ సమ్మిరెడ్డి రెడ్డి 2000 రూపాయలు, వార్డ్ మెంబర్ మార్క నగేష్ వేయి రూపాయలు ఇవ్వగ వాటితో ఆరు కేంద్రాలకు పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు బాల్స్, రింగ్స్, బ్యాట్లు, ట్రేలు సూపర్వైజర్ జయప్రద ఇంకా ఆరువందల రూపాయలు కలిపి ఆరు సెంటర్లకు ఆట వస్తువులు కొనివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శారద, కవిత, కరుణ తిరుపతమ్మ, కనక లక్ష్మి, పుష్ప, కవిత స్కూల్ టీచర్ శ్రీ పాల్ వెంకట ప్రసాద్ ఆయా తిరుపతమ్మ పిల్లలు హాజరైనారు. వార్డ్ మెంబర్ మార్క నగేష్ గారు, పెద్దలు చాడా సమ్మిరెడ్డి హాజరైనారు.

# 400 కేజీల గుడుంబా బెల్లం పటిక పట్టివేత

**బెల్లం,పటిక,కారు స్వాధీనం..నిందితుడి అరెస్ట్ నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి**



**నర్సంపేట,నేటిధాత్రి:** నిషేధిత అక్రమ గుడుంబా తయారి కోసం రవాణా చేస్తున్న 100 కిలోల బెల్లం 300 కిలోల పటిక, ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఏ నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు,జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు నర్సంపేట పరిధిలో నాటుసారా నియంత్రణ కొరకు ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట ప్రధాన రహదారిపై విస్తృత తనిఖీలను చేపట్టగా నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లెకు చెందిన బానోతు రాజన్న ఏ టీక్య అనే వ్యక్తి కారును అనుమానంతో తనిఖీలు చేయగా కారులో బెల్లం,పట్టిక,నాటుసారా లభ్యమైంది.కాగా అతని వద్ద నుండి 300 కేజీల పట్టిక ,100 కేజీల బెల్లం, ఐదు లీటర్ల నాటుసారా, టాటా విస్టా కారు, ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేయడం జరిగిందన్నారు. నిందితుడు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అనంతరం సిఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నిషేధిత నాటుసార తయారుచేసిన విక్రయించిన చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ రూల్స్ ప్రకారం గుడుంబా తయారు చేసిన,విక్రయించిన ప్రభుత్వం నుండి అందించే సంక్షేమ పథకాలు రద్దు చేయాల్సి ఉంటుందని సిఐ సూచించారు.ఈ తనిఖీలలో నర్సంపేట ఎక్సైజ్ ఎస్సై శార్వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిస్థాపన

**పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి :** వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్దలతో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిస్థాపన మహోత్సవం కన్నుల పండగగా జరిగింది. మూడుచింతలపల్లి మునిసిపల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిస్థాపన, అన్నదాన కార్యక్రమాల్లో మాజీ మంత్రి, ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి శుక్రవారం మునిసిపల్ చైర్మన్ జాము రవి తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాము రవి, వైస్ చైర్ పర్సన్ శశిరేఖ, కౌన్సిలర్లు నీరజ్ గౌడ్, నవీన్ నాయక్, ప్రియాంక రెడ్డి, జ్యోతి, నాయకులు భూమేష్ గౌడ్, వెంకట నర్సింహారెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెక్కల నర్సింలు, ఉపాధ్యాయుడు పొన్న మధు, బాబు, బాలరాజ్, మల్లేష్, రమేష్, సుదర్శన్ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ సేవారత్న అవార్డుకు న్యాయవాది రమేష్ నాయక్ ఎంపిక




ేవారత్న అవార్డుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది భూక్య రమేష్ నాయక్ ఎంపికయ్యారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను గుర్తించి ప్రతి ఏటా అవార్డులను అందజేస్తారు. దీనిలో భాగంగానే జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది భూక్య రమేష్ నాయక్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యార్థి దశలో విద్యార్థుల హక్కులకై, టీఎస్ జెన్కోలో హెచ్ఆర్ మేనేజర్ విధులు నిర్వహిస్తూ కార్మిక నేతగా ఎదిగి కార్మికుల హక్కులను సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు. అంతేకాకుండా జెన్కోలో నిరుద్యోగులలకు ఉద్యోగాలశాలు కల్పించాలని అనేకపోరాటాలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. 2019 నుండి న్యాయవాద వృత్తిని చేపట్టి రాష్ట్రంలోని వివిధ కోర్టుల్లో న్యాయం వైపు వాదిస్తూ అనేకమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు న్యాయ సేవలను అందించినందుకు గాను బహుజన సాహిత్య అకాడమీ న్యాయవాది రమేష్నాయక్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ, అవార్డుల సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మెన్ నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ అవార్డు ఈ నెల 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18 వ నేషనల్ కాన్ఫరెన్సో రమేష్నాయక్కు జాతీయ సేవారత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. ఈకాన్ఫరెన్సుకు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 600మంది డెలిగేట్స్ హాజరవుతున్నారనీ, డెలిగేట్స్ చేతుల మీదుగా అందజేయడం జరగుతుందని బీఎస్ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో చెత్తను తొలగిస్తున్న సర్పంచ్



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల తో 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వపాఠశాల ఆవరణలోని చెత్త ను పారిశుధ్య పనులను అప్పయ్య పల్లి సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్లతో కలిసి పాఠశాల ఆవరణము శుభ్రపరచడం జరిగిందని సర్పంచ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కారోబార్ గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు మా వంతు సహాయం...

## బాధితులకు 20వేల రూపాయల నగదు సహాయం అందజేత..



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని సుభాష్గంజ్ ప్రాంతంలో శృతి, నరేందర్ గుప్త దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా సాయి కన్ఫెక్షనరీ పేరుతో అద్దె దుకాణంలో వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే, గత నెల ఫిబ్రవరి 19వ తేదీ అర్ధరాత్రి దుకాణంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని సరుకు మొత్తం దగ్ధమై బూడిద పాలవ్వడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. పరామర్శించి వారికి ధైర్యం చెప్పాము. కష్టపడి నిర్మించుకున్న వ్యాపారం కళ్లముందే కాలిపోవడం పట్ల: విచారం వ్యక్తం చేస్తున్నాము.. అగ్నిప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన ఈ కుటుంబానికి అండగా ఉండాలని వారి వ్యాపారం మళ్ళీ కొనసాగడానికి మా వంతు సహకారంగా 20వేల రూపాయల నగదును అందజేయడం జరిగింది,

# ప్రజల భాగస్వామ్యంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి..

## మున్సిపాలిటీ కమిషనర్ మారుతి ప్రసాద్



**రామకృష్ణాపూర్,నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల రాజీవ్ చౌక్ ఏరియాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కమిషనర్ మారుతి ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిజ్ఞతో ప్రారంభించగా



ముఖ్య అతిథులుగా మున్సిపల్ అసిస్టెంట్ డైరెక్టర్ సాయికుమార్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పది రోజులపాటు చేపట్ట పోయే పనుల గురించి వివరించారు. పారిశుద్ధ్య పనులు, తడి చెత్త, పొడి చెత్త ,డ్రైనేజీలు శుభ్రం చేయడం, రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు తొలగించడం, బోర్వెల్ మరమ్మత్తులు చేయించడం తదితర కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు మున్సిపాలిటీ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలియజేశారు. అనంతరం ఐదవ వార్డు అమరవాదిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సందర్శించారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీకి ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, పట్టణ ప్రజలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య విద్య అభివృద్ధి కొరకు సకల సదుపాయాలు కల్పిస్తాం

## ఎద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల,నేటిధాత్రి:** ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ,జగతీ దేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు,డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని,వైద్య విద్య అనేది ప్రత్యేకమైనదని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని,ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని,ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ అందించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిహొసారించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం,బెల్లంపల్లి,రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ అనేక చర్యలు చేపట్టడం




జరుగుతుందని, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలుహొనిలుపడం ద్వారా రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని పటిష్టపరిచి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని,ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని,తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని,విద్యార్థుల కొరకు త్వరలోనే స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల కొరకు నూతన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 1 వేయి మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య విద్య కొరకు అవసరమైన తరగతి గదులు,ల్యాబ్, మెటీరియల్,ఫ్యాకల్టీ ఇతర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వరుసగా జరిగిన పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల కారణంగా ఆలస్యం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య విద్య ఎంతో ఖర్చుతో కూడుకుందని,అర్హత గల విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందిస్తుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యను పూర్తి చేసి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ ఓ డి శ్రీకాంత్,ఎ.డి. తులసీదేవి,డి.సి.సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్‌లో సుదర్శన చక్ర చరప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ, రాధా వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన సుదర్శన చక్ర చరప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన



ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి పాల్గొని దేవాలయంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను వీక్షించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ మహోత్సవంలో మండల అధ్యక్షులు నవీన్ రావు రాజశేఖర్ బనగాని, వేముల రమేష్ దుగ్గిశెట్టి పున్నం చందర్ ఆలయ కమిటీ చైర్మన్ బోయినపల్లి హన్మంత్ రావు, పిన్నింటి మనిదప్ రావు నరసింగరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ గారు రేగొండ మండల ఉపాధ్యక్షులు శివకృష్ణ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.

# ఎన్ఎంఎంఎస్ కు కేశవరం విద్యార్థిని ఎంపిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి :** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు మూడుచింతపల్లి మున్సిపాలిటీ కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. పాఠశాలకు చెందిన షేక్ సుహానా ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరై, ప్రతిభతో



ఉత్తమంగా మార్కులు సాధించి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ అత్యంత కఠినంగా ఉండే ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష హాజరై ఎంపిక కావడం గర్వనీయమన్నారు. భవిష్యత్లో ఆమె చూపిన బాటలో మరికొంత మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ ను సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఆ విద్యార్థినిని శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎం సుబ్బారావుతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎస్టిపిపి పై వచ్చిన తప్పుడు కథనాలకు స్పందించిన యజమాన్యం



**జైపూర్,నేటిధాత్రి:** సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో గల గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ లో పాత్రికేయులతో సమావేశం నిర్వహించడం జరిగింది. శుక్రవారం జరిగిన సమావేశంలో జీఎం (ఎస్టిపిపి) ఎం.నరసింహారావు,జిఎం (పిసిఎన్) అండ్ (ఓ &ఎం) ఎం.మదన్మోహన్,అధికార ప్రతినిధి డి.కిరణ్ బాబు,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వివిధ దినపత్రికలలో ఎస్టిపిపి పై వస్తున్నటువంటి తప్పుడు కథనాలను మూకుమ్మడిగా ఖండించమన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ యాష్ డిస్పోజల్ లో భాగంగా ఫ్లై యాష్ ను వివిధ కాంట్రాక్టర్లకు,ఇతర కస్టమర్లకు అలాగే బాటమ్ యాష్ ని అండర్ గ్రౌండ్ మైన్స్ లకి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా కార్పొరేట్ నియమ నిబంధనలకు లోబడి మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్(ఎంఓఈఎఫ్) అలాగే మినిస్ట్రీ ఆఫ్ పవర్(ఎంఓపి) కేంద్ర ప్రభుత్వ విధి విధానాలను అనుసరించి యాష్ ను ఎప్పటికప్పుడు కస్టమర్లకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇదంతా పూర్తిగా పారదర్శకంగా ఆన్లైన్ విధానం (ఈ-ఆక్షన్ ),ఎక్స్ప్రెషన్ అఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) (పత్రిక ప్రకటన) వంటి పద్ధతులలో కస్టమర్లను ఎంపిక చేసి వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ విధివిధానాలను పాటిస్తున్నామని ఇందులో ప్లాంట్ ఉన్నతాధికారుల సొంత నిర్ణయాలు ఏమీ ఉండవని తెలియజేశారు. ఫ్లై యాష్ ని ఆన్లైన్ విధానం (ఈ-యాక్షన్ ) ద్వారా టన్నుకి రూపాయల రూ.10/- చొప్పున 2,10,000 టన్నులకి డిఆర్ కె ఎర్త్ మూవర్స్ కి,మిగిలిన 90,000 టన్నులకి ఎక్స్ ప్రేషన్ ఆఫ్ ఇంట్రెస్ట్(ఈఓఐ) పేపర్ ప్రకటన ద్వారా పారదర్శకంగా 24 పరిశ్రమలకు అవకాశం కల్పించగా శ్రీ సాయి,ఐఎస్బి బ్రిక్స్, ఎస్ఆర్ఆర్ బ్రిక్స్ ముందుకు రావడంతో వాళ్లకి యాష్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఎస్ఆర్ఆర్ బ్రిక్స్ కంపెనీ కూడా యాష్ తరలించుటకు ముందుకు వచ్చి షావెల్ ని పెట్టుకున్నా ఇంకా లిఫ్ట్ చేయడం లేదని అన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా కార్పొరేట్ విధివిధానాలను పాటిస్తూ ముందుగా ఎవరు వస్తే వాళ్లకి ఫ్లై యాష్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. డిఆర్ కె ఎర్త్ మూవర్స్ వాళ్లకి బూడిదను లిఫ్ట్ చేయాలనీ అనుమతులు ఇచ్చినా కూడా వారు సరైన సమయానికి తీసుకెళ్లడం లేదని దానివల్ల ఫ్లై యాష్ సైలో లో బూడిద నిల్వలు పెరిగిపోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నిల్వలు పెరిగితే సరైన సమయానికి బూడిదను రవాణా చేయని కారణంగా మన సంస్థ పై మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ (ఎంఓఈఎఫ్) జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అందుచేత డిఆర్ కె వారికి కేటాయించినది పోను మిగిలిన బూడిద కోసం ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ద్వారా బూడిదను ఐ ఎస్ బి,శ్రీ సాయి ఇలాంటి చిన్న తరహా పరిశ్రమలకు ఇవ్వడం ఇది పూర్తి ఉచితంగా అని తెలిపారు. ఎస్టిపిపి లో అధికారుల మధ్య ఎటువంటి భేదభిప్రాయాలు లేకుండా అందరూ ఒకే త్రాటిపై,సమిష్టి కృషితో,సమన్వయంతో ఎస్టిపిపి నిర్వహణ పని చేస్తున్నామని తెలిపారు. అధికారుల ఉద్యోగుల సమిష్టి కృషితో ప్లాంట్ లో మొదటినుంచి 100కు 100% యాష్ ను వివిధ కాంట్రాక్టర్ల కి, పరిశ్రమలకి అందజేస్తూ 100% వినియోగిస్తున్నామని అందుకుగాను ఇప్పటివరకు ప్లాంట్ కు వివిధ విభాగాలలో 53 వరకు అవార్డులు కూడా వచ్చాయని ఈ సందర్భంగా కొనియాడారు. ప్లాంట్ అభివృద్ధిని ఓర్వలేని కొందరు వ్యక్తులు తమపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని,అటువంటి పనులు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (యష్) స్వామిరాజు, డిజిఎం(ఎన్విరాన్మెంట్) వాసుదేవ మూర్తి పాల్గొన్నారు.

# కోటగుళ్లు గణపేశ్వరునికి రూ. 20 వేలతో పట్టు వస్త్రాల బహూకరణ




**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గణపేశ్వరునికి మండల కేంద్రానికి చెందిన పింగిలి రమేష్ చందర్ రెడ్డి,సూర్యమ్మ, సాదన్ రెడ్డి, దీప్తి దంపతులు శుక్రవారం స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. ప్రతి సంవత్సరం ఏడాది మొత్తానికి సరిపడా పట్టు వస్త్రాలను దంపతులు అందజేస్తారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన పట్టు వస్త్రాలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పట్టు వస్త్రాలను అందజేసినరమేష్ చందర్ రెడ్డి, సూర్యమ్మ సాదన్ రెడ్డి, దీప్తి దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.
ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.
ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.
కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.
ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.
అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాక్‌రెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్ధాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# ఈ యుద్ధం ముగిసేదెలా ?

డెస్క్, నేటిధాత్రి:
పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది. తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి



మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

# యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

- అసలు యుద్ధం మొదలయ్యిందే ఇప్పుడు
- అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం



వాషింగ్టన్, నేటిధాత్రి:
ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యుూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

# ఇజ్రాయిల్‌పై తీవ్రమైన ఇరాన్ ప్రతిదాడులు

## డిమోనా అణు కేంద్రంపై దాడికి ఇరాన్ గురి

టెహ్రాన్, నేటిధాత్రి:
ఇజ్రాయిల్ దాడులకు ప్రతిదాడులను ముమ్మరం చేసిన ఇరాన్ ఇజ్రాయెల్ అణు రియాక్టర్‌పై గురిపెట్టిందన్న వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయిల్ అణు కేంద్రాన్ని ధ్వంసం చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ తన అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను డిమోనాకు రక్షణగా మోహరించింది. ప్రపంచంలోనే అత్యంత దుర్భేద్యమైన ప్రదేశంగా మార్చేసింది. ఇక్కడ యారో-2, 3, డేవిడ్ స్లింగ్ వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. ఇటీవల తన అత్యాధునిక ఐరన్ బీమ్‌ను కూడా ఇక్కడికే తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అంతేకాదు.. భూగర్భంలో కొన్ని అంతస్తుల కింద తన అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ సురక్షితంగా ఉంచినట్లు తెలుస్తోంది. డిమోనాపై దాడి చేయడానికి ఇరాన్ అమ్ములపొదిలో డ్రోన్లు, క్షిపణులు వంటి చాలారకాల ఆయుధాలు ఉన్నాయి. రియాక్టర్ నుంచి ఇరాన్ 1200-1500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇంత దూరం ప్రయాణించేందుకు టెహ్రాన్ అమ్ముల పొదిలో షహీన్ 136 డ్రోన్లు భారీ సంఖ్యలో ఉన్నాయి. ఇది దాదాపు 50 కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు. ఇక క్షిపణుల విషయానికి వస్తే సాహబ్-3, ఖైబర్‌షేకన్, ఎమాద్, ఖుర్రంషహర్, ఘద్ర, సెజ్జిల్, సుమర్ వంటి క్షిపణులున్నాయి. వీటి రేంజి 1300 కిలోమీటర్ల నుంచి 2500 కిలోమీటర్ల వరకు ఉంది. ఇవికాకుండా ఫతా-2 హైపర్ సోనిక్ క్షిపణి కూడా ఉంది. ఇది ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా తప్పించుకోగలదు. గతంలో సిరియాతో ఘర్షణ వేళ ఈ రియాక్టర్ సమీపంలో కొన్ని క్షిపణులు పడ్డాయి.



ఇజ్రాయెల్ ఏర్పడిన తర్వాత పొరుగు దేశాలు వరుసగా దానితో యుద్ధాలకు దిగాయి. అమెరికా సాయంతో.. వాటిని ఓడించినా.. ఎప్పటికైనా తన ఉనికికి ముప్పు తప్పదని గ్రహించింది. దీంతో నాటి ప్రధాని డేవిడ్ బెన్ గురియన్ తమ దేశాన్ని అణుశక్తిగా మార్చాలనే నిర్ణయానికి వచ్చారు. ఫ్రాన్స్ సాయంతో అణు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు నెగెవ్ ఎడారిలో 'డిమోనా' అనే ప్రదేశంలో ఓ భారీ రియాక్టర్‌ను ఇజ్రాయెల్ నిర్మించింది. ఐరోపా దేశాల టెక్నాలజీ, బ్లూప్రింట్స్, నిపుణుల సాయంతో దీనిని రూపొందించారు. ఇందులోని భూగర్భ బంకర్లలో అణుబాంబులకు వాడే ప్లుటోనియం ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ విషయం అతికొద్దిమందికి మాత్రమే తెలుసు. అలా ఇజ్రాయెల్ అణ్వాయుధం తయారీలో డిమోనా రియాక్టర్ కీలక పాత్ర పోషించింది. ఈ రియాక్టర్‌కు ఉత్తరం వైపు 85 కిలోమీటర్ల దూరంలో జెరూసలెం నగరం ఉంది. ఇక 75 కిలోమీటర్ల దూరంలో ఈజిప్ట్ సరిహద్దులు.. 25 కిలోమీటర్ల దూరంలో జోర్డాన్ ఉన్నాయి. ఒకవేళ దాడి జరిగితే ఇక్కడి నుంచి లీకయ్యే రేడియేషన్ ప్రభావం ఈ దేశాలకు కూడా పాకే ప్రమాదం ఉంది.

# అమెరికా ఆస్తులపైనే మా దాడులు

- అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు
- ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియాలోని అమెరికా ఆస్తులపై మాత్రమే తాము దాడులు చేస్తున్నామని ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే వెల్లడించారు. తమ దాడుల వల్ల పొరుగున ఉన్న అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో తన దేశం చేపడుతున్న చర్యలను ఆయన సమర్థించారు. యూఎస్ ఆస్తులనే మేం లక్ష్యంగా చేసుకుంటున్నాం. అందుకే మా దాడుల వల్ల అరబ్ దేశాల్లో ప్రాణనష్టం సంభవించలేదని ఖతీబ్జాదే అన్నారు. అలాగే ఇటీవల హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనా-75ను యూఎస్ ముంచేసిన సంగతి తెలిసిందే. భారత స్నేహితుల ఆహ్వానం మేరకు ఆ నౌక ఇక్కడికి వచ్చింది. దానిపై అమెరికా దాడి దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు. అలాగే దిల్లీ పర్యటనలో భాగంగా ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో ఖమేనీ సహా



పాలనావర్గానికి చెందిన పలువురు ఉన్నతస్థాయి వ్యక్తులు చనిపోయారు. వారి మృతితో ఇరాన్ రాజకీయ వ్యవస్థ కూలిపోతుందని ట్రంప్ ప్రభుత్వం వ్యాఖ్యలు చేస్తోంది. వాటిని ఖతీబ్జాదే తోసిపుచ్చారు. తమ దేశ పాలనా నిర్మాణం వ్యక్తులపై కాకుండా వ్యవస్థలపై ఆధారపడి ఉందని స్పష్టంచేశారు. 'ఇరాన్‌లో రాజ్యాంగం ఉంది. ఎవరెవరు ఏఏ బాధ్యతలు నిర్వహించాలనే దానిపై స్పష్టమైన విభజన ఉంది' అని అన్నారు.

# పశ్చిమాసియా యుద్ధంలో బాలలు బలి

## 200 మంది వరకు చనిపోయినట్లు యూనిసెఫ్ ప్రకటన






న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. యుద్ధం కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. వారిలో చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మొదలైన నాటినుంచి దాదాపు 200 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని తాజాగా యునిసెఫ్ పేర్కొంది. ఇందులో అత్యధికంగా ఇరాన్‌లో 181 మంది మరణించినట్లు వెల్లడించింది. లెబనాన్‌లో (7), ఇజ్రాయెల్ (3), కువైట్(1)లో మృతి చెందినట్లు తెలిపింది. యుద్ధాలు పిల్లలు ప్రారంభించరు.. కానీ, మూల్యం మాత్రం చెల్లిస్తున్నారు అని వ్యాఖ్యానించింది. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇదిలాఉండగా.. అమెరికా- ఇజ్రాయెల్ తొలిరోజు ఆపరేషన్‌లో ఇరాన్‌లోని మినాబ్‌లో ఉన్న ఓ బాలికల పాఠశాలపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 160 మందికి పైగా విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది. ఈ దాడిపై తాజాగా యూఎస్ దళాలు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూఎస్ అధికారులు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.





# పరిశుభ్రంగా కొమ్మాల జాతర

## ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రత

- అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లుతూ
- నిత్యం జాతరలోనే ఉంటూ..శభాష్ శంకర్ రావు సాబ్ అనిపించుకుంటూ
- రథోత్సవం కోసం ముందస్తు చర్యలు..ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి





నర్సంపేట/గీసుకొండ,నేటిధాత్రి:
వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాలు శుక్రవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకున్న నేపథ్యంలో జాతర ప్రాంతంలో వచ్చే భక్తులకు ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్ రావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చకచక సాగుతున్నాయి. భక్తుల రాకపోకలు అధికంగా ఉండటంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ పంచాయతీ శాఖ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడు తున్నారు. జాతర ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు పెరగకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. మంచినీటి ట్యాంకులు, త్రాగునీటి సరఫరా కేంద్రాల వద్ద అపరిశుభ్రత లేకుండా పనులు నిర్వహిస్తున్నారు. చికెన్ సెంటర్స్,మాంసం విక్రయశాలల వద్ద వ్యర్థాల ఎప్పటికప్పుడు తరలిస్తూ ఆయా ప్రాంతాల్లో దుర్వాసన రాకుండా, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ కార్యదర్శి శుభ్రపరిచే పనులు చేపడుతున్నారు. నిత్యం జాతరలోనే ఉంటూ..పరిశుభ్రమైన వాతావరణంలో జాతర కొనసాగేందుకు చర్యలు తీసుకుంటున్న కార్యదర్శి శభాష్ శంకర్ రావు సాబ్ అనిపించుకుంటూ... ప్రశంశలు పొందుతున్నారు. ఈ నేపద్యంలో దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి భక్తుల సౌకర్యాలు ఎప్పటికప్పుడుడు పర్యవేక్షణ చేస్తున్నారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ



సంఘటనలకు తావివ్వకుండా సంబంధిత పోలీస్ శాఖ అధికారులు సంప్రదిస్తున్నారు. ఐతే జాతరలో ప్రత్యేకంగా నిలిచే శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథం తిరిగే కార్యక్రమం ఏర్పాట్ల పట్ల తగిన చర్యలకు జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి తెలిపారు. కాగా శనివారం,ఆదివారం రోజుల్లో జాతరకు భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున జాతర పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించకుండా ముందస్తు జాగ్రత్తలుగా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శంకర్ రావు తెలిపారు. పలువురు పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్,మహేష్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నట్లు కార్యదర్శి శంకర్ రావు పేర్కొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విజయనగరం, నేటిధాత్రి:
26వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున మరుపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. గజపతినగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదమానాపురం గ్రామానికి చెందిన రౌతు ధనుంజయ నాయుడు (23) పెదనాన్న కుమార్తె వివాహం శుక్రవారం విజయనగరంలో జరగనుంది. ఏర్పాట్లను పరిశీలించడానికి ధనుంజయ నాయుడు మరో ముగ్గురు యువకులతో కలిసి యజమానాపురం నుంచి విజయనగరం వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో మరుపల్లి గ్రామం వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ధనుంజయనాయుడు అక్కడిక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులన గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం విజయనగరం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎర్ర బంగారంతో మార్కెట్ ఎరుపెక్కిన ఏనుమాముల

## భారీగా తరలి వచ్చిన మిర్చి బస్తాలు - రైతుల్లో ఆనందం



వరంగల్, నేటిధాత్రి:
వరంగల్‌లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు భారీగా మిర్చి రాకతో యార్డు ఎరుపెక్కింది. వరుసగా రెండ్రోజులుగా సుమారు 35 వేల నుంచి 40 వేల వరకు మిర్చి బస్తాలు అమ్మకానికి వచ్చాయి. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక రాకగా వ్యాపారులు చెబుతున్నారు. యార్డు అంతా ఎటు చూసినా మిర్చి బస్తాలే కనిపించడంతో మార్కెట్ సందడిగా మారింది.

గత సంవత్సరంతో పోలిస్తే మిర్చి ధరలు మెరుగ్గా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంచి నాణ్యత గల మిర్చికి మార్కెట్‌లో గరిష్ట ధరలు ఇలా నమోదయ్యాయి. తేజ రకం మిర్చి క్వింటాకు రూ. 18,800, వండర్‌హాట్ రూ. 35,000, యూఎస్-341 రూ. 21,000, దీపిక రూ. 30,000, ఎల్లో మిర్చి రూ. 20,000 ధర పలికింది. సింగిల్‌పట్టి, దేశీ మిర్చి రకాలు క్వింటాకు రూ. 40,000 వరకు ధర పొందగా, తాలు మిర్చి రూ. 12,000 వరకు అమ్ముడైంది.

ఇటీవల చపాట మిర్చి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. 2021--22 సంవత్సరంలో దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తర్వాత నాలుగేళ్లుగా ధరలు పడిపోయి రూ. 30 వేల నుంచి రూ. 40 వేల మధ్యే నిలిచాయి. తేజ, వండర్‌హాట్, యూఎస్-341 వంటి రకాలు రూ. 12 వేల నుంచి రూ. 16 వేల మధ్యే అమ్ముడయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందగా, అనేక మంది రైతులు తమ మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు.

ప్రస్తుతం ఈ సీజన్‌లో కొంతకాలంగా ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. జియోట్యాగింగ్ ఉన్న దేశీ మిర్చికి విదేశీ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉండటంతో ఎగుమతులపై వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు.

గత నెల మొదటి వారంలో మిర్చి సీజన్ ప్రారంభమైనప్పుడు క్వింటాకు సగటు ధర రూ. 16,300 నుంచి రూ. 16,800 వరకు మాత్రమే ఉండేది. వరుస సెలవుల అనంతరం ఈ నెల 18న సగటు ధర రూ. 17,011గా నమోదై, క్రమంగా పెరుగుతూ ప్రస్తుతం రూ. 18,489కు చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్లకు వస్తున్న రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, అలాగే ఇతర దేశాలకు జరుగుతున్న ఎగుమతులు వంటి అంశాలు మిర్చి ధరలపై ప్రభావం చూపుతున్నాయని వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999